**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



**టీవీ రిపోర్టర్లు కావలెను**

A.P VISION TV

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499

యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | శనివారం 10-05-2025 | సంపుటి : 11 | సంచిక : 108 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


## సింధు జలాల ఒప్పందంపై మాది సహాయక పాత్ర మాత్రమే.. వరల్డ్ బ్యాంక్



న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేస్తూ భారత్ ఇటీవల కఠిన నిర్ణయం తీసుకుంది. దీనిపై ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా తొలిసారి స్పందించారు. ఈ ఒప్పందంపై వరల్డ్ బ్యాంక్ జోక్యం చేసుకుంటుందంటూ వస్తున్న ఊహాగానాలను ఆయన కొట్టివేశారు. వరల్డ్ బ్యాంక్ పాత్ర కేవలం ఒక సహాయకుడిగానే ఉంటుందని తెలిపారు."ఇందులో ఒక సహాయకుడి పాత్రకు మించి వరల్డ్ బ్యాంకు పాత్ర ఏమీ ఉండదు. వరల్డ్ బ్యాంకు జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరిస్తుందనే ఊహాగానాలన్నీ అర్థం లేనివే. మా పాత్ర కేవలం సహాయకుడి పాత్రకే పరిమితం" అని అజయ్ బంగా చెప్పారు. ఆయన ప్రధానమంత్రి నరేంద్ర మోదీని న్యూఢిల్లీలో గురువారంనాడు కలుసుకున్నారు. దీంతో సింధు జలాల ఒప్పందం రద్దు అంశంపై ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వం చేసే అవకాశాలపై ఊహాగానాలు వెలువడ్డాయి.పహల్గాంలో 26 మంది టూరిస్టులను ఉగ్రవాదులు ఊచకోత కోసిన మరుసటి రోజే సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేసుకుంటున్నట్టు భారత్ ప్రకటించింది. దీనిపై పాక్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. "నీళ్లివ్వకుంటే రక్తపాతం జరుగుతుంది" అంటూ తీవ్ర ప్రకటనలకు పాక్ నేతలు దిగారు. ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంలో 1960 సెప్టెంబర్‌లో సింధు నది, దాని ఉపనదుల జలాల పంపకంపై భారత్-పాక్ మధ్య ఒప్పందం జరిగింది. అప్పటి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, పాక్ ప్రధాని అయూబ్‌ఖాన్ దానిపై సంతకాలు చేశారు. కాగా, సింధు జలాల పంపిణీ ఒప్పందం నిబంధనలపై పునః సమీక్ష జరపాలని భారత్ చాలాకాలంగా డిమాండ్ చేస్తోంది. తాగు, సాగునీటి అవసరాల్లో అప్పటికీ ఇప్పటికీ తేడాలొచ్చాయని భారత్ స్పష్ట చేసింది.అయితే పాక్ దీనిని వ్యతిరేకిస్తూ వచ్చింది. ఈ క్రమంలో పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ ఈ ఒప్పందం అమలును నిలిపివేస్తూ నిర్ణయం తీసుకుంది.

## భారత్ టెర్రరిజానికి వ్యతిరేకం

అనంతపురం, మే 9: భారతదేశం టెర్రరిజానికి వ్యతిరేకమని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఈరోజు(శుక్రవారం) ఛాయాపురం ప్రజావేదికలో సీఎం మాట్లాడుతూ.. కాశ్మీర్‌లో అతి కిరాతకంగా ఆడబిడ్డల ఎదురుగా మగవాళ్లను ఇష్టానుసారం చంపేశారన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సిందూర్ అనే కార్యక్రమం పెట్టిందని.. టెర్రరిస్టులపై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందని అన్నారు. భారత్ మీద దాడులు చేస్తూ పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతోందని మండిపడ్డారు. దేశభక్తితో వీర జవాన్ మురళీ నాయక్ అనంతపురం జిల్లా వాసి



ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఆ కుటుంబానికి అని విధాలా అండగా ఉంటామని..ఆ కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలిపారు. దేశం కోసం మురళీనాయక్ వీర మరణం పొందారని.. అతడి తల్లిదండ్రులకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నానన్నారు.బార్డర్‌లో ఉండి నిద్రాహారాలు మాని జవాన్లు దేశ రక్షణ చేస్తుండటం వల్లే ఇక్కడ మనం హాయిగా నిద్ర పోతున్నామన్నారు. పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడటం మంచిది కాదన్నారు. దేశం చేసే పోరాటానికి ప్రతి ఒక్కరూ సంఘీభావం తెలపాలన్నారు.

## భారత్, పాక్ యుద్ధం.. తెలుగు జవాన్ మురళీ నాయక్ వీరమరణం



భారత్, పాకిస్తాన్‌ల మధ్య జరుగుతున్న యుద్ధంలో ఓ తెలుగు జవాన్ వీర మరణం పొందాడు. శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం, కల్లితాండ పంచాయతీకి చెందిన మురళీ నాయక్ యుద్ధ భూమిలో కన్నుమూశాడు. మురళీ నాయక్ మరణంతో స్వగ్రామంలో విషాదం నెలకొంది. తల్లిదండ్రులు శ్రీరాం నాయక్, జ్యోతీ బాయిలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ వీర జవాన్ ఈ దంపతుల ఏకైక సంతానం కావటం గమనార్హం.వీర జవాన్ మురళీ నాయక్ మరణంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ మేరకు శుక్రవారం తన ట్విటర్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. ' దేశ రక్షణలో శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ శాసన సభ నియోజకవర్గం, గోరంట్ల మండలానికి చెందిన మురళీ నాయక్ అనే సైనికుడు ప్రాణాలు కోల్పోవడం విషాదకరం. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళీ నాయక్‌కు నివాళులు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను' అని పేర్కొన్నారు.

**నన్ను తీవ్ర ఆవేదనకు గురిచేసింది: మంత్రి లోకేష్**

ఆపరేషన్ సిందూర్లో భాగంగా జమ్మూ కాశ్మీర్ యుద్ధ భూమిలో పోరాడుతూ.. రాష్ట్రానికి చెందిన ము రళీ నాయక్ వీరమరణం పొందడం తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. మురళీ నాయక్ చూపిన ధైర్య,సాహసాలు రాష్ట్రానికే గర్వకారణమని పేర్కొన్నారు. మురళీ నాయక్ పార్థివ దేహానికి రాష్ట్ర ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపిస్తామని తెలిపారు. ఆయన కుటుంబానికి అన్నివిధాలా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

## మీ ఆవేదన తీర్చలేనిది.. మురళీనాయక్ ఫ్యామిలీకి సీఎం పరామర్శ..



అమరావతి, మే 9: భారత్ - పాకిస్థాన్ యుద్ధ భూమిలో వీరమరణం పొందిన తెలుగు జవాన్ మురళీ నాయకకుటుంబాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోన్‌లో పరామర్శించారు. దేశ రక్షణలో పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం కల్లితండాకు చెందిన మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మురళీ నాయక్ తల్లిదండ్రులు జ్యోతిబాయి, శ్రీరాం నాయక్‌లతో ఫోన్‌లో మాట్లాడి పరామర్చారు. మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన మురళీ త్యాగాన్ని దేశమంతా గుర్తుపెట్టుకుంటుందన్నారు. 25 ఏళ్ల వయసులోనే దేశం కోసం అమరుడైన మురళీ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం (ఓఖ ఉనీలబి) అండగా ఉంటుందని స్పష్టం చేశారు. వీరజవాన్ మురళి తల్లిదండ్రుల ఆవేదన తీర్చలేనిదని.. వారు ధైర్యంగా ఉండాలని కోరుతున్నానని సీఎం చంద్రబాబు అన్నారు.

**మురళి త్యాగాన్ని జాతి మరువదు: పవన్**

ఆపరేషన్ సిందూర్‌లో వీర మరణం పొందిన జవాన్ మురళీ నాయక్ త్యాగాన్ని భారత జాతి ఎన్నడూ మరచిపోదని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. జమ్ము కశ్మీర్ సరిహద్దుల్లో శత్రు మూకలతో పోరాడి మరణించిన మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా కల్లి తండాకు చెందిన ఈ యువ జవాన్ దేశ రక్షణకు అంకితమై, సమర భూమిలో అమరులయ్యారన్నారు. ఈ వీరుడి తల్లితండ్రులు జ్యోతి బాయి, శ్రీరామ్ నాయక్, ఇతర కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆ కుటుంబానికి భరోసా ఇస్తుందని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

**మంత్రి సవిత నివాళులు**

మరోవైపు వీరమరణం పొందిన మురళీనాయక్ కుటుంబ సభ్యులను మంత్రి సవిత పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. జై జవాన్ జోహార్ మురళి నాయక్ అంటూ నినాదాలు చేశారు. వీర జవాన్ మురళీనాయక్ చిత్రపటానికి మంత్రి సవిత నివాళులర్పించారు.

**దేశానికి గర్వకారణం: ప్రణవ్ గోపాల్**

విశాఖపట్నం: దేశ భద్రతలో తన ప్రాణాలను పణంగా పెట్టి వీరమరణం పొందిన మురళీ నాయక్ త్యాగాన్ని మరువలేమని.. ఆయన త్యాగం దేశానికే గర్వకారణమని వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ అన్నారు. సత్యసాయి జిల్లాకు చెందిన యువకుడి మరణం ఈ దేశానికే తీరని లోటన్నారు. జవాన్ మురళి కుటుంబ సభ్యులకు ప్రణవ్ గోపాల్ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఢిల్లీ ఏపీ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

న్యూఢిల్లీ: భారత్‌పాకిస్తాన్‌ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రాబాబు నాయుడు తీసుకున్నారు. ఢిల్లీ )లోని ఏపీ భవన్ లో





కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. పాకిస్తాన్‌తో సరిహద్దు గల రాష్ట్రాలలో ఉన్న లేదా ఆ రాష్ట్రాలకు వెళుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల సౌకర్యార్థం ఈ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని సీఎం వెల్లడించారు. జమ్మూ కాశ్మీర్, లడక్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లో ఉన్న లేదా రాష్ట్రాలకు వెళుతున్న ఆంధ్రులు సమాచారం, సహాయం కొరకు నిరంతరం (24లీ7) పనిచేసే కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చునని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.

## మద్యం కేసు దర్యాప్తులో సిట్ దూకుడు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ మద్యం స్కాం కేసు దర్యాప్తులో సిట్ అధికారులు దూకుడు పెంచారు. మద్యం కేసులో నిందితుల ఇళ్లపై సిట్ అధికారులు ఇవాళ(శుక్రవారం) హైదరాబాద్‌లో ఒకేసారి సోదాలు చేశారు. ఏపీ లిక్కర్ స్కామ్‌లో హైదరాబాద్‌లో నాలుగు చోట్ల సోదాలు జరిపారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాజీ కార్యదర్శి ధనుంజయ్ రెడ్డి, మాజీ పీఏ కృష్ణమోహన్ రెడ్డి, ఆయన కుమారుడు రోహిత్ రెడ్డి, భారతి సిమెంట్స్ డైరెక్టర్ బాలాజీ గోవిందప్ప ఇళ్లు, కార్యాలయాలపై సిట్ అధికారులు సోదాలు చేశారు. బంజారాహిల్స్‌లోని రోడ్ నెంబర్ 12లో కల్వ ధనుంజయ రెడ్డి ఇంట్లో ఏపీ పోలీసులు సోదాలు చేశారు. ఏపీ లిక్కర్ పాలసీలో ధనుంజయ రెడ్డి పాత్ర కీలకంగా ఉందని గుర్తించారు.బాలాజీ గోవిందప్ప అందుబాటులో లేకపోవడంతో ఆయన



సతీమణికి సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో సిట్ అధికారులు పేర్కొన్నారు. అలాగే కృష్ణమోహన్ రెడ్డి కూడా ఇంట్లో లేకపోవడంతో ఆయన కుమారుడు రోహిత్ రెడ్డికి సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. నోటీసులు జారీ చేసి వారి ఇళ్లల్లో సిట్ ప్రత్యేక అధికారులు సోదాలు ప్రారంభించారు. ఒకేసారి హైదరాబాద్‌లో ముగ్గురు కీలక నిందితుల ఇళ్లపై సిట్ అధికారులు సోదాలు జరిపారు.మే 11వ తేదీ తమ ఎదుట విచారణకు హాజరు కావాలంటూ సిట్ అధికారులు నోటీసుల్లో పేర్కొన్నారు. . లిక్కర్ స్కాంలో కృష్ణమోహన్ రెడ్డి కీలకంగా ఉన్నారు. విచారణకు హాజరుకాకుండా కృష్ణమోహన్ రెడ్డి తప్పించుకు తిరుగుతున్నారని అధికారులు తెలిపారు. ముందస్తు బెయిల్ కోసం కృష్ణమోహన్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు. కాగా కృష్ణమోహన్ రెడ్డి సుప్రీంకోర్టులో వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ డిస్మిస్ అయింది.కాగా.. ఏపీ లిక్కర్ స్కామ్‌లో కుట్ర దాగి ఉందని ఇప్పటికే విచారణలో సీఐడీ అధికారులు తేల్చారు. ముడుపుల రూపంలో రూ. 3200 కోట్లు చేతులు మారినట్లు సీఐడీ అధికారులు గుర్తించారు. ఈ కేసులో ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, గోవిందప్పలు కీలకంగా ఉన్నట్లు సీఐడీ అధికారులు ఇప్పటికే విచారణలో తేల్చారు. భారతి సిమెంట్ డైరెక్టర్ ఉన్న గోవిందప్ప లిక్కర్ విధానంలో ముడుపులు తీసుకున్నట్లు గుర్తించారు. ముందస్తు ప్రణాళిక ప్రకారమే వీరు అనుకున్నట్లుగా లిక్కర్ పాలసీని తీసుకువచ్చారని గుర్తించారు. ధనుంజయ్ రెడ్డి ఇంట్లో ఏపీ సీఐడీ అధికారులు సోదాలు చేస్తున్నారు.

## ఆపరేషన్ సింధూర్ లేటెస్ట్ అప్డేట్స్ ఇచ్చిన భారత ప్రభుత్వం

ఆపరేషన్ సింధూర్ కు సంబంధించి భారత ప్రభుత్వం ఢిల్లీలో అప్డేట్స్ ఇచ్చింది. విదేశాంగ శాఖ నేతృత్వంలో నిర్వహించిన ఈ ప్రెస్ మీట్‌లో ఎయిర్ ఫోర్స్ వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, ఇండియన్ ఆర్మీకి చెందిన కల్నల్ సోఫియా ఖురేషి, విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి పాల్గొని వివరాలు వెల్లడించారు. కల్నల్ సోఫియా ఖురేషి అందించిన వివరాల ప్రకారం.." భారత సరిహద్దుల్లో పాక్ ఉల్లంఘనలకు పాల్పడుతోంది. పాక్ దాడులను డ్రోన్లతో తిప్పికొట్టాం. పశ్చిమ సరిహద్దు ప్రాంతంలో పాక్ దాడులకు పాల్పడింది. లేహ్ నుంచి సర్‌క్రీక్ వరకు 36 చోట్ల దాడులు చేసింది. కైనటిక్, నాన్ కైనటిక్ సాధనాలతో భారత్ పాక్ దాడుల్ని తిప్పికొట్టింది. పాక్ డ్రోన్లన్నీ టర్కీకి చెందినవి గుర్తించాం.

## ప్రధాని మోదీతో త్రివిధ దళాధిపతులు భేటీ



న్యూఢిల్లీ, మే 09: భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిత్త వాతావరణం నెలకొంది. అలాంటి వేళ త్రివిధ దళాల అధిపతలతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. శుక్రవారం న్యూఢిల్లీలోని ప్రధాని మోదీ నివాసంలో వారంతా భేటీ అయ్యారు. అయితే గత వారం ముగ్గురు త్రివిధ దళాల అధిపతులతో వరుసగా మూడు రోజుల పాటు ప్రధాని మోదీ సమావేశమయ్యారు. కానీ శుక్రవారం మాత్రం వీరంతా కలిసి ప్రధాని మోదీతో సమావేశం కావడం గమనార్హం. ఈ భేటీకి జాతీయ భద్రతా సలహాదారుడు అజిత్ దోవల్ సైతం హాజరయ్యారు.బుధవారం తెల్లవారుజామున పాకిస్థాన్‌తోపాటు పాక్ అక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకొని భారత్ దాడులు నిర్వహించింది. ఈ దాడులకు ఆపరేషన్ సిందూర్ అని ప్రధాని మోదీ పేరు పెట్టారు.

# సంపాదకీయం

శనివారం 10-05-2025

## భారత్ దూకుడు...


ఎప్పటి నుంచో అనుకుంటున్న ప్రజలంతా కోరుకుంటున్న గడియలు రానే వచ్చాయి. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోకి భారత సైన్యం ఎంట్రీ ఇచ్చినట్టు సమాచారం అందుతోంది. దీనిపై ఇంత వరకు అధికారిక ప్రకటన రాలేదు. కానీ భారత్ సైన్యం మాత్రం ఆ ప్రాంతంలోకి వెళ్లి ఉగ్రవాదుల భరతం పట్టే పనిలో ఉందని తెలుస్తోంది.మరోవైపు భారత్ చేస్తున్న దాడులకు పాకిస్థాన్ వణికిపోతోంది. చైనా ఇచ్చిన పేలని బాంబులతో యుద్ధం చేస్తున్నట్టు ఆ దేశ ప్రజలకు కలరింగ్ ఇస్తోంది. ఆ దేశ మీడియాలో హైక్ క్రియేట్ చేస్తోంది. భారత్‌ను కవ్వించి తప్పు చేసిన పాకిస్థాన్ దానికి తగ్గ ఫలితాన్ని అనుభవిస్తోంది. ఆ దేశా రాజధాని ఇస్లామాబాద్ ను భారత ఆర్మీ డ్రోన్‌లు ధ్వంసం చేశాయి. పాక్ ప్రధాని అధికారిక భవనం పక్కనే బాంబు వర్షం కురిపించింది భారత్. భారత్ దూకుడు చూసిన పాకిస్థాన్ ప్రధాన మంత్రి బిచాణా సర్దేస్తున్నట్టు కూడా వార్తలు వస్తున్నాయి. ఇప్పటి వరకు బంకర్లలో దాక్కున్న షాబాజ్ షరీఫ్ ఇప్పుడు విదేశాలకు పారిపోయేందుకు స్కెచ్ వేస్తున్నారు. ఇప్పటికే ఆ దేశ సైన్యాధ్యక్షుడు ఫ్యామిలీతో విదేశాలకు పారిపోయారు. పహల్గామ్ ఉగ్రవాద దాడితో పరిస్థితి మరింత దిగజారిందని అన్నారు. దీనికి స్పందించిన భారత్ భారతదేశం ఆపరేషన్ సిందూర్ ఎంపిక చేసిన ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసినట్టు ప్రకటించారు. ఇది జరిగిన కొన్ని గంటలకు పొరుగు దేశం నుంచి డ్రోన్ దాడుల జరిగాయి. దీనిపై సరిహద్దు రాష్ట్రాల నుంచి నివేదికలతో పరిస్థితులు వేగంగా మారిపోయాయి.మే 7-8 తేదీల్లో ఉత్తర, పశ్చిమ భారతదేశంలోని 15 ప్రదేశాల్లో ఇలాంటి బెదిరింపులను అడ్డుకున్న తర్వాత, జమ్మూ, పఠాన్‌కోట్‌లలోని డ్రోన్‌లు, క్షిపణులతో సైనిక స్థావరాలపై దాడి చేయడానికి పాకిస్తాన్ చేసిన ప్రయత్నాలను భారతదేశం విజయవంతంగా తిప్పికొట్టింది. గురువారం సాయంత్రం మళ్లీ అలాంటి కుటిల యత్నానికి పాల్పడింది. నియంత్రణ రేఖ (ఒూఅ), జమ్మూ, కాశ్మీర్, పంజాబ్, రాజస్థాన్‌లోని అంతర్జాతీయ సరిహద్దు వద్ద పాకిస్తాన్ దళాలు కాల్పులకు తెగపడ్డాయి. ఉదయం పాకిస్తాన్ వైమానిక రక్షణ వ్యవస్థలను భారతదేశం లక్ష్యంగా చేసుకుంది. వాటిని న్యూట్రలైజ్ చేసింది. ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ ప్రధాన కార్యాలయం, జమ్మూ, పఠాన్‌కోట్, ఉధంపూర్‌లోని సైనిక స్థావరాలను పాకిస్తాన్ క్షిపణులు, డ్రోన్‌లను ఉపయోగించి లక్ష్యంగా చేసుకుంది. ఈ దాడులను సమర్థంగా తిప్పికొట్టామని ఎలాంటి నష్టం వాటిల్లలేదని ప్రకటించింది. జమ్మూలోని కీలక ప్రదేశాల వైపు పాకిస్తాన్ ప్రయోగించిన కనీసం ఎనిమిది క్షిపణులను భారత వైమానిక రక్షణ వ్యవస్థలు అడ్డుకున్నాయి. టార్గెట్ చేసిన లక్ష్యాల్లో వ్యూహాత్మకంగా ముఖ్యమైన జమ్మూ సత్వారీ విమానాశ్రయం, సాంబా, ఖీ పురా, ఆర్నియా ఉన్నాయి.కాస్త విరామం తర్వాత జమ్మూలో రెండు పెద్ద పేలుళ్లు వినిపించాయి. ఆ తర్వాత నగరం అకస్మాత్తుగా బ్లాక్‌అవుట్ అయింది. డ్రోన్‌లను గాలిలో అడ్డగించడం వల్ల పేలుళ్లు జరిగి ఉండొచ్చు. భద్రతా సంస్థలు హై అలర్ట్‌లో ఉన్నందున ప్రజలంతా ఇళ్లల్లోనే ఉండాలని సైరన్‌లు వెంటనే అప్రమత్తం చేశాయి.పేలుళ్లు, పదేపదే సైరన్‌ల నివేదికల తర్వాత రాజస్థాన్‌లోని సరిహద్దు జిల్లాలు రెడ్ అలర్ట్ జారీ చేసి అనేక ప్రాంతాలలో బ్లాక్‌అవుట్‌లను అమలు చేశాయి.జైసల్మేర్‌లో దాదాపు గంటసేపు భారీ పేలుడు సంభవించి, అడపాదడపా పేలుళ్లు జరిగాయి. జిల్లా అంధకారంలో ఉంది. బాడ్మేడ్ రైల్వే స్టేషన్, ప్రధాన మార్కెట్, జిల్లా కలెక్టరేట్‌తో సహా కీలక ప్రదేశాల్లో ఐదు వేర్వేరు సమయాల్లో సైరన్‌లు మోగాయి.శ్రీగంగానగర్‌లో అధికారులు ప్రజలు ఇంటి లోపలే ఉండి లైట్లు ఆపివేయాలని కోరారు. పెరుగుతున్న ప్రజా ఆందోళన కారణంగా పోలీసులు పెట్రోలింగ్‌ను ముమ్మరం చేశారు.బికనీర్‌లో పూర్తి బ్లాక్‌అవుట్‌ను అమలు చేశారు. తదుపరి నోటీసు వచ్చే వరకు ఆంక్షలు కొనసాగుతాయని జిల్లా మేజిస్ట్రేట్ నమ్రతా వృష్ణి ఆదేశాలు జారీ చేశారు. జోధ్‌పూర్‌లో, జిల్లా మేజిస్ట్రేట్ గౌరవ్ అగర్వాల్ తక్షణం పాటించాలని ఇదే విధమైన ఆదేశాన్ని జారీ చేశారు.జైసల్మేర్ నగరంలో కూడా పేలుడు శబ్దాలు, సైరన్‌లు వినిపించాయి. అవి జైసల్మేర్-పోఖ్రాన్ ప్రాంతంలో డ్రోన్ కార్యకలాపాలకు సంబంధించినవని తెలుస్తోంది. సరిహద్దుల్లో పాకిస్తాన్ చేసిన డ్రోన్ దాడులకు ప్రతిస్పందనగా భారతదేశం లాహోర్‌పై డ్రోన్ దాడిని ప్రారంభించింది. ఈ దాడి తర్వాత, ఇస్లామాబాద్, కరాచీ, బహవల్‌పూర్‌తో సహా అనేక పాకిస్తాన్ నగరాల్లో సైరన్‌లు మోగాయని నివేదికలు వస్తున్నాయి. ఇది ప్రజలను భయాందోళనలకు గురిచేసింది. పాకిస్తాన్ వైమానిక దళం వైమానిక హెచ్చరిక, నియంత్రణ వ్యవస్థ) విమానాన్ని భారత్ కూల్చివేసిన తర్వాత ఈ పరిణామం జరిగింది.ఉగ్రదాడుల నేపథ్యంలో కరాచీ ఓడరేవు ప్రాంతం సమీపంలో పేలుళ్లు సంభవించినట్లు సమాచారం. దీంతో భారత నావికాదళం అలర్ట్ అయింది. అరేబియా సముద్రంలో కీలకమైన అస్త్రాలను రెడీ చేసింది. కార్యాచరణ సంసిద్ధతను కొనసాగించడానికి పశ్చిమ నావికాదళం ఎఔూ విక్రాంత్, డిస్ట్రాయర్లను మోహరించిందని తెలుస్తోంది. భారతదేశ క్షిపణి రక్షణ వ్యవస్థలు పాకిస్తాన్‌కు చెందిన ఒక ఈ-16, రెండు ఏఈ-17 యుద్ధ విమానాలను కూల్చివేసినట్లు తెలుస్తోంది. అధికారిక ధ్రువీకరణ లేదు. అంతకుముందు, 15 భారతీయ నగరాలను లక్ష్యంగా చేసుకునే ప్రయత్నం విఫలమైన కొన్ని గంటల తర్వాత పాకిస్తాన్ జమ్మూ కాశ్మీర్‌లోని అనేక ప్రాంతాలపై దాడి చేసింది. రాత్రి 9 గంటలకు కొద్దిసేపటి ముందు, జమ్మూలో పెద్ద పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. అప్పుడు, సైరన్లు మోగడం ప్రారంభించాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ కాలంలోని అనేక వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# 13 న చార్మినార్ లో హెరిటేజ్ వాక్

హైదరాబాద్, మే 9, తెలంగాణలో మిస్ వరల్డ్ 2025 పోటీల నిర్వహణ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ముఖ్యంగా హైదరాబాద్ బ్రాండ్ వ్యాల్యూ ఓ రేంజ్ లో పెరుగనుందని రాష్ట్ర ప్రభుత్వం కోటి ఆశలు పెట్టుకుంది. ఈ క్రమంలో ప్రపందేశాల దృష్టి భాగ్యనగరంవైపు మళ్లించేందుకు సరికొత్త ఆలోచనలతో ముందుకెళుతోంది. తాజాగా హైదరాబాద్ ఓల్డ్ సిటీ రోడ్లపై మిస్ వరల్డ్ ప్రతినిధి బృందం హెరిటేజ్ వాక్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మిస్ వరల్డ్ ఈవెంట్ లోభాగంగాఈ నెల13 న సాయంత్రం హైదరాబాద్ నగరంలోనిచార్మినార్‌లాడ్‌బజార్ లతో పాటు ఇక్కడ సాంస్కృతిక వైభవాన్ని,వైవిధ్యాన్ని చారిత్రక ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలియజేసేలా హెరిటేజ్ వాక్ నిర్వహించనున్నారు. లాడ్ బజార్ లో మిస్ వరల్డ్ ప్రతినిధులు స్థానిక కళాకారులతో మాట్లాడనున్నారు. 120 దేశాల మిస్ వరల్డ్ ప్రతినిధులు హాజరయ్యే ఈ హెరిటేజ్ వాక్ ను 150 కి పైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం కానుంది.ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు ఈ ఈవెంట్ ను లైవ్ లో చూసేందుకు ఈవెంట్ ప్రతినిధులు ఏర్పాట్లు పూర్తి చేశారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా అధికార యంత్రాం గం పెద్ద ఎత్తున విదేశీ పర్యాటకులను తెలంగాణకు ఆకర్షించేలా ప్రణాళిలు సిద్ధం చేసింది.చారిత్రక చార్మినార్ కట్టడం, లాడ్ బజార్ ప్రత్యేకతలను మిస్ వరల్డ్ ప్రతినిధులు వివరించి వరల్డ్ టూరిస్ట్ డెస్టినేషన్ స్పాట్ గా ప్రమోట్ చేయనున్నారు.నిజాం పాలనలో వెలసిన లాడ్ బజార్ కు 400 సంవత్సరాలకు పైగా చరిత్ర ఉంది. బాంగిల్స్ రాజధానిగా ఈ ప్రాంతం తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక గుర్తింపు పొందింది. రంగురంగుల పేర్లు, మణులు, జరీ పనితో కూడిన సాంప్రదాయిక గాజులు ఇక్కడ అదనపు ఆకర్షణగా చెప్పవ చ్చు. ప్రతీ ఏటా పెళ్లిళ్ల సీజన్ లో ఈ లాడ్ బజార్ లో ఇసుకవేస్తే రాలనంతగా జనం పోటెత్తుతారంటే పరిస్దితి అర్ధం చేసుకోవచ్చు. ఇక్కడ నాణ్యమైన ముత్యాలు, నగలు సరసమైన ధరల్లో లభిస్తాయి. ఈ బజార్ కు హస్తకళా హబ్ గా కూడా పేరుంది. చిత్రకళ, నకాశీ పని, ఇస్లామిక్ ఆర్ట్ వంటి సాంప్రదాయిక హస్త, శిల్పకళ వస్తువులు ఇక్కడ లభిస్తాయి. లాడ్ బజార్ వీధుల్లో అత్తర్ సువాసనలు ఓ అద్భుతం, ఖురాన్ ప్రతులు, సాంస్కృతిక వస్తువులతో ఇది ఇస్లామిక్ ఆర్ట్ కి ప్రతీకగా నిలిచింది. ఓల్డ్ సిటీ యొక్క ఇటుకల రోడ్లు, సజీవమైన దుకాణాలు, సాంస్కృతిక ఆనవాళ్లు ప్రతి ఒక్కరినీ మంత్రముగ్దులను ముగ్ధలను చేస్తాయి.1591లో కుతుబ్ షాహీ రాజు ముహమ్మద్ కులీ కుతుబ్ షా నిర్మించిన చార్మినార్, హైదరాబాద్ సాంస్కృతిక గర్వాన్ని ప్రతిబింబిస్తుంది. నాలుగు మినార్లతో కూడిన ఈ స్మారకం ఇండో-ఇస్లామిక్ డిజైన్ కు నిదర్శనం. ప్లేగు నివారణ తర్వాత నగర స్థాపనకు గుర్తుగా నిర్మించబడింది. 56 మీటర్ల ఎత్తు, 45 మీటర్ల వెడల్పుతో ఇది హైదరాబాద్ కు "హార్ట్" గా ఉంది. మినార్లపై నుండి చూస్తే ఓల్డ్ సిటీ వీధులు, మక్కా మసీదు అద్భుత దృశ్యాలు కనిపిస్తాయి. ప్రపంచ వారసత్వ స్థలంగా గుర్తింపు కోసం ఇప్పటికే ప్రతిపాదనలు వెళ్లాయి.ఇది నిజాం కాలం నుండి నేటి వరకు హైదరాబాద్ కు తిరుగులేని ఐకాన్ గా నిలిచింది. చార్మినార్ వీధుల్లో 120 దేశా?లకు పైగా మిస్ వరల్డ్ ప్రతినిధులు హెరిటేజ్ వాక్ నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. సాధారణ రోజుల్లో సైతం సమస్యాత్మక ప్రాంతం కావడం, అందులోనూ ప్రస్తుతం ఇండియా,పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తలు నెలకొన్న నేధపధ్యంలో ఓల్డ్ సిటీ హెరిటేజ్ వాక్ పై తెలంగాణ పోలీసుశాఖ ప్రత్యేక దృష్టిసారించింది.ఇప్పటికే హైదరాబాద్ కు ఉగ్రవాదుల నుండి దాడుల ముప్పు పొంచి ఉండటంతో , తే?డా వస్తే ప్రపంచ దేశాల ముందు హైదరాబాద్ తోపాటు దేశ ఖ్యాతి దెబ్బతినే అవకాశం ఉండటంతో ప్రభుత్వం హెరిటేజ్ వాక్ ను సీరియస్ గా తీసుకుంది. మిస్ వరల్డ్ ప్రతినిధులు వాక్ చేసే ప్రాంతాన్ని ఇప్పటి నుండి పోలీసులు క్షున్నంగా పరిశీలిస్తున్నారు. కొత్త వ్యక్తుల రాకపోకలపై నిఘాపెట్టారు. హెరిటేజ్ వాక్ కు 24 గంటల ముందునుండే భద్రతా బలగాలు హెరటేజ్ వాక్ జరిగే ప్రాంతాన్ని పూర్తిగా ఆధీనంలోకి తీసుకోనున్నాయి. మొత్తంగా ఓల్డ్ సిటీలో 120దేశాల ప్రతినిధులు వాక్ ఉత్కంఠగా మారింది.

# ఎల్ ఆర్ ఎస్ తో 200 కోట్ల పైగా ఆదాయం

హైదరాబాద్, మే 9, తెలంగాణలో హాట్ టాపిక్‌గా ఉన్న లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం.. లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ఎల్‌ఆర్‌ఎస్ గడువు ముగిసింది. అయితే ఇకపై కూడా ప్రజలు ఎల్‌ఆర్‌ఎస్ ఫీజులు చెల్లించవచ్చని.. కాకపోతే రాయితీ వర్తించదని అధికారులు తెలిపారు. హెచ్‌ఎండీఏ పరిధిలో ఎల్‌ఆర్‌ఎస్ కింద రూ.218 కోట్ల ఆదాయం సమకూరింది. ఇటీవల పెంచిన మూడు రోజుల గడువు కూడా ముగియడంతో ఇక నుంచి ఎల్‌ఆర్‌ఎస్ ఫీజులపై రాయితీ ఉండదని అధికారులు స్పష్టం చేశారు.ఎల్‌ఆర్‌ఎస్ గడువు ముగిసినా సరే.. సమస్యలు మాత్రం అలానే ఉన్నాయి. కొందరు ఎల్‌ఆర్‌ఎస్ రుసుము చెల్లించి రెండు నెలలు గడిచినా ప్రొసీడింగ్స్ ఇంకా పూర్తి కాలేదు. దాంతో నెలల నుంచి ప్రొసీడింగ్స్ కోసం ఇంకా ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొని ఉందిన. అయితే ఉన్నతస్థాయిలో.. హెచ్‌ఎండీఏ, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల సిబ్బంది మధ్య సమన్వయం లేకపోవడంతో ఇప్పటికీ ఎల్1 అనుమతుల్లో జాప్యం కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.ఎల్‌ఆర్‌ఎస్ ప్రారంభమైనప్పటి నుంచి గడువు ముగిసే వరకు హెచ్‌ఎండీఏ పరిధిలో సుమారు 70 వేల మందిపైనే రుసుము చెల్లించగా...కేవలం 4 వేల వరకు మాత్రమే ప్రొసీడింగ్స్ జారీ చేశారు. రుసుము చెల్లించిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను తొలుత క్షేత్రస్థాయిలో (ఎల్1 క్లియరెన్సు) పరిశీలిస్తారు.ప్రారంభంలో రెవెన్యూ నుంచి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, ఇరిగేషన్ నుంచి ఏఈ, తర్వాత హెచ్‌ఎండీఏ నుంచి జేపీవో లేదా ఏపీవో పరిశీలించి నివేదికను అనుమతులకు పంపిస్తారు. అయితే ఇప్పటికే ఎల్1 తనిఖీలు పూర్తయినా.. ప్రొసీడింగ్స్ ముందుకు కదలడం లేదు. ఇందు కోసం చాలామంది




హెచ్‌ఎండీఏ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఫీజు చెల్లించిన వారందరికీ నెల రోజుల్లో ప్రొసీడింగ్స్ జారీ చేస్తామని అధికారులు చెబుతున్నారు.వాస్తవానికి ఎల్‌ఆర్‌ఎస్ గడువు.. మార్చి 31కే ముగిసింది. అయితే అప్పటికి కూడా చాలా మంది ఎల్‌ఆర్‌ఎస్ చేయించుకోకపోవడంతో ప్రభుత్వం మరో గడువు ఇచ్చింది. ఏప్రిల్ 30 వరకు ఎల్‌ఆర్‌ఎస్ గడువు పెంచారు. మేనెల ప్రారంభం నాటికి గడువు ముగిసినా.. ఇంకా కొంతమంది మిగిలే ఉన్నారు. అందుకే.. ప్రభుత్వం మరో 3 రోజులు ఛాన్స్ ఇచ్చింది. ఇప్పటి వరకు 25 శాతం రాయితీతో ఎల్‌ఆర్‌ఎస్ చేయించుకునే అవకాశం ఉండేది. ఇప్పుడు గడువు ముగియడంతో.. రాయితీ వర్తించదు.ప్రభుత్వం అధికారికంగా లేని లేఅవుట్లను అధికారికంగా మార్చేందుకు తెచ్చిన స్కీమే ఎల్‌ఆర్‌ఎస్. అలాంటి భూములు ఉన్నవారు.. ఆ భూములకు పక్కా లెక్కలు రాయించుకొని, వాటిని చట్టబద్ధంగా పొందుతారు. అలా పొందేందుకు బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్న సమయంలోనే.. అనగా 2020లో ఈ ఎల్‌ఆర్‌ఎస్ స్కీమ్ వచ్చింది.

# రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

నల్గొండ రాబోయే 4 సంవత్సరాలలో రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదవారికి కట్టించి ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా ,నకిరేకల్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో నిర్మించిన నమూనా ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. అనంతరం అక్కడే ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పేదవాడు బలోపేతం అయ్యేందుకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తున్నామని తెలిపారు. పూర్తి పారదర్శకంగా ఇల్లు లేని, కనీసం గోడ కూడా కట్టుకోలేని వారికి మొదటి విడతలో ఇండ్లను కేటాయిస్తున్నామని చెప్పారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో విడతలవారీగా అర్హులైన పేదవారందరికీ ఇండ్లు ఇస్తామని, మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇండ్లు ఇవ్వడం జరిగిందని ,ఇంకా 3 విడతలుగా ఇండ్లను ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పేదవారందరికీ 20 లక్షల ఇండ్లను 5 లక్షల రూపాయల వ్యయంతో కట్టించి ఇస్తామన్నారు.భూ సమస్యలను తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టం దేశానికే రోల్ మోడల్ కానుందని అన్నారు. జూన్ 2 నుండి ప్రతి మండలం, ప్రతి రెవెన్యూ గ్రామానికి తహసిల్దార్ స్థాయి అధికారులు వచ్చి న్యాయమైన భూ సమస్యలను పరిష్కరించనున్నారని తెలిపారు. భూ భారతిలో పెండింగ్లో ఉన్న తొమ్మిది లక్షల ఇరవై ఆరువేల సాదా బైనమాల దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారందరికీ శాశ్వతంగా పరిష్కారమయ్యేలా ఎలాంటి ఇబ్బంది లేకుండా పూర్తి హక్కు లు కల్పించనున్నామన్నారు.భూ భారతి చట్టాన్ని దేశంలోని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకునే విధంగా తీర్చిదిద్దామని, ధరణి కేవలం కొద్ది మందికి మాత్రమే ఉపయోగపడిందని, భూ భారతిలో సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. భూ భారతి లో నకిరేకల్ మండలాన్ని పైలెట్ మండలం గా తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.గత ప్రభుత్వం పేదవాడి కోరికలన్ని తుంగలో తొక్కి , వారి స్వార్థం కోసం తాపత్రయపడడం తప్ప ఎలాంటి ఉపయోగపడే పని చేయలేదని, 45 శాతం ఇండ్లకు మిషన్ భగీరథ నీళ్లు రావటం లేదని,తాము అధికారంలోకి వచ్చాక 650 కోట్లు ఖర్చు చేసి తాత్కాలికంగా తాగునీటి ఏర్పాట్లు చేసి తాగు నీటిని అందిస్తున్నామన్నారు. లక్ష పదివేల కోట్లు ఖర్చు చేసి కాళేశ్వరం నిర్మిస్తే కూలిపోయిందని అన్నారు. గడచిన 15 నెలల్లో తెలంగాణ రాష్ట్రంలో వైద్యంపై 11800 కోట్లు ఖర్చు చేశామని, గత ప్రభుత్వం సంవత్సరానికి 5650 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని తెలిపారు. విద్యలో భాగంగా హాస్టల్స్, పాఠశాలలు కట్టించడమే కాకుండా, 58 నియోజకవర్గాలలో 11600 కోట్లతో ప్రతి నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయలతో ఒక్కొక్కటి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను కట్టిస్తున్నామన్నారు. పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని 80% డైట్ చార్జిలను పెంచామని, 200% కాస్మోటిక్ చార్జీలు పెంచామన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకు ఎల్ పీజీ కనెక్షన్, రాజీవ్ ఆరోగ్య శ్రీ కింద పరిమితిని పదిక్షలకు పెంచడం,మహిళలకు ఉచిత బస్సు, ఒక్కొక్కరికి ఆరు కేజీలు చొప్పున సన్న బియ్యం వంటి పథకాలను తమ ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన నకిరేకల్ శాసనసభ్యుల కోరిక మేరకు నకిరేకల్ మండలానికి నూతన తహసిల్దార్ కార్యాలయ భవనాన్ని మంజూరు చేశారు .అదేవిధంగా మండలంలో పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.




## ఐపీఎల్ రద్దు దిశగా అడుగులు

ముంబై, మే 9, భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత పెరిగింది. ఆపరేషన్ సింధూర్ తర్వాత పాకిస్తాన్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఈ క్రమంలో వరుసగా అనేక దుర్మార్గపు చర్యలకు పాల్పడుతోంది. దీనికి తగిన సమాధానం భారత్ నుంచి అందుతోంది. బుధవారం నాడు పాకిస్తాన్ భారతదేశంలోని అనేక నగరాల్లో డ్రోన్ దాడులను నిర్వహించింది. అయితే, భారతదేశం పాకిస్తాన్‌కు తగిన సమాధానం ఇచ్చి, ఆ దేశ క్షిపణులను, డ్రోన్‌లను కూల్చివేసింది. కానీ, ఈ దాడి ప్రభావం ఐపీఎల్ పై కనిపించింది. ధర్మశాల పంజాబ్ కింగ్స్ వర్సెస్ ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరగాల్సిన ఐపీఎల్ మ్యాచ్ మధ్యలో రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఇటువంటి పరిస్థితిలో, ఈ లీగ్ జరుగుతుందా లేదా వాయిదా పడుతుందా అనేది ఇప్పుడు అతిపెద్ద ప్రశ్నగా మారింది. భారత్ ? పాకిస్తాన్ ఉద్రిక్తత ఐపీఎల్‌ను ప్రభావితం చేసింది. జమ్మూ, పఠాన్‌కోట్‌లలో వైమానిక దాడుల హెచ్చరికల తర్వాత పంజాబ్ కింగ్స్ వర్సెస్ ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరగాల్సిన ఐపీఎల్ మ్యాచ్‌ను మధ్యలో రద్దు చేశారు. అదే సమయంలో, మే 11న ధర్మశాలలో జరగాల్సిన మ్యాచ్‌ను ఇప్పటికే వేరే వేదికకు తరలించారు. కానీ, రెండు దేశాల మధ్య ఉద్రిక్తత పెరుగుతోంది. ఇటువంటి పరిస్థితిలో, మే 9 శుక్రవారం నాడు బీసీసీఐ అత్యవసర సమావేశం జరగనుంది. మే 8న ఐపీఎల్ మ్యాచ్‌లు రద్దు అయిన తర్వాత బీసీసీఐ, ఐపీఎల్ పాలకమండలిసమావేశం జరిగింది. దీనిపై ఈరోజు తుది నిర్ణయం వచ్చే అవకాశం ఉందిసైన్యం, పాకిస్తాన్ మధ్య ఘర్షణ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఐపీఎల్ కొనసాగుతుందా లేదా అనే దానిపై నిర్ణయం తీసుకునేముందుప్రభుత్వసూచనల కోసం ఎదురుచూస్తున్నామని ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమల్ గురువారం చెప్పారు. ఇటువంటి పరిస్థితిలో, ఐపీఎల్‌ను మరింతగా ఆడాలా లేదా వాయిదా వేయాలా అనేది ప్రభుత్వం చేతుల్లోనే ఉంటుంది. అయితే, ఈ సీజన్‌ను ఎలాగైనా పూర్తి చేయడానికి బీసీసీఐ తన శాయశక్తులా ప్రయత్నించవచ్చు. లేకపోతే, అతనికి ముందు ఖాళీ కిటికీ దొరకడం చాలా కష్టంఅవుతుంది.మార్చి నుంచి మే వరకు మాత్రమే కీలక దేశాలు అంతర్జాతీయ క్రికెట్ ఆడవనే సంగతి తెలిసిందే.

## మోటారు వైర్లను దొంగిలించిన దొంగలు

చౌటుప్పల్ యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం యస్ లింగోటం గ్రామ శివారులోని కురుమ గూడెంలో అర్ధరాత్రి వ్యవసాయబావులవద్ద 23 మోటార్ల వైర్లను దొంగలు ఎత్తుకెళ్లారు. మొన్న అర్ధరాత్రి 36 మంది రైతుల వ్యవసాయ బావుల వద్ద వైర్లను ఎత్తుకెళ్లిన ఘటన మరువక ముందే అదే గ్రామంలో మళ్ళీ 23 మోటార్ల వైర్లను దొంగిలించారు.ఉదయం పూట వ్యవసాయ బావుల వద్ద వెళ్ళగానే మోటార్లకి వైర్లు లేకపోవడంతో దొంగలు పడ్డారని గమనించిన రైతులు పోలీసుల ఫిర్యాదు చేసారు. దొంగతనం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు...

## ముగ్గురు పోలీసులకు మంత్రి సీతక్క నివాళులు

వరంగల్ ములుగు జిల్లా వాజేడులో మందుపాతర పేలుళ్లలో మరణించిన ముగ్గురు పోలీసులకి మంత్రి సీతక్క ఘన నివాళులు అర్పించారు. వరంగల్ జిల్లా కేంద్రంలో వారి మృతదేహాలను సందర్శించిపుష్పాంజలిఘటించినివాళులుఅర్పించారుఏ. మరణిం చిన పోలీసుల కుటుంబాలను ఓదార్చారు మంత్రి సీతక్క.

## ఆపరేషన్ సిందూర్': అద్భుతమైన సైకత శిల్పరూపం

పూరీ 'ఆపరేషన్ సిందూర్'లో భారత విజయాన్ని ప్రతిబింబించేలా ఒడిశా సైకత శిల్పి సుదర్శన్ పట్నాయక్ అద్భుత శిల్పం రూపొందించారు. పూరీ బీచ్ లో ఆరు అడుగుల ఈ శిల్పంలో భారతమాత నుదుటి సింధూరం శక్తిగా మారి శత్రువును ధ్వంసం చేసిన దృశ్యాన్ని ఆకర్షణీయంగా చూపించారు. "భారత్ మాతా కీ జై.. న్యాయం లభించింది" అనే క్యాప్షన్తో ఈ శిల్పం వీడియోను ఆయన తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేయగా, నెటిజన్ల ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

## శ్రీలంకలో హెలికాప్టర్ ప్రమాదం.. ఆరుగురు మిలిటరీ సిబ్బంది మృతి




కొలంబో: శ్రీలంకలో సైనిక హెలికాప్టర్ కూలింది ఓ రిజర్వాయర్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. ఆ ఘటనలో ఆరు మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. మదురు ఓయా అనే సెంట్రల్ ప్రాంతంలో శ్రీలంక ఎయిర్ ఫోర్స్ దళానికి చెందిన బెల్ 212 హెలికాప్టర్ కూలినట్లు రక్షణశాఖ పేర్కొన్నది. ఆర్మీ స్పెషల్ ఫోర్సెస్ బ్రిగేడ్ పాసింగ్ ఔట్ పరేడ్‌లో ప్రదర్శనకు వెళ్తున్న సమయంలో ఈ హెలికాప్టర్ కూలినట్లు అధికారులు పేర్కొన్నారు. మృతిచెందిన వారిలో ఇద్దరు ఎయిర్ ఫోర్స్, నలుగురు ప్రత్యేక దళ సైనికాధికారులు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దుర్ఘటనపై విచారణ చేపట్టేందుకు 9 మంది సభ్యులతో శ్రీలంక వైమానిక దళం ఓ ప్యానెల్‌ను ఏర్పాటు చేసింది.

# అడ్డగోలు అబార్షన్లు

నల్లగొండ, మే 9, నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం లోని వివిధ మండలాల్లో ఆర్ఎంపీ క్లినిక్లు, అనుమతి లేని రక్త పరీక్షా కేంద్రాలు.. ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుంటున్నాయి. విచ్చలవిడి వైద్యంతో ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.పరిధి దాటి వైద్యం చేస్తున్న కొందరు ఆర్ఎంపీలు పేదల ప్రాణాలు తీస్తున్నారు. ఆర్ఎంపీ బోర్డుతో కొందరు ఇష్టారీతిన వైద్యం చేస్తున్నారు. ప్రాథమిక చికిత్స చేయాల్సిన వారు రోజుల తరబడి వచ్చిరాని వైద్యం చేస్తున్నారు. రోగి ప్రాణాలకే ప్రమాదం వచ్చేలా వ్యవహరిస్తున్నారు.లింగనిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం. ఈ పరీక్షలు నిర్వహించినట్లు తేలితే కఠినశిక్షలు అనుభవించక తప్పదు. అందుకే వైద్యు లు ఈ పరీక్షలు చేయడానికి నిరాకరిస్తుంటారు. పుట్టబోయే బిడ్డ ఆడా..మగా అన్నది తెలుసుకోవడానికి ప్రయత్నించడం కూడా నేరం. ఈ విషయంలో డాక్టర్లు అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తుంటారు. ఎవరు ఎన్ని రకాలుగా ఒత్తిళ్లు తెచ్చినా పుట్టబోయే బిడ్డడఆడా మగా అన్నది వెల్లడించరు.కానీ కొందరు అక్రమార్కులైన డాక్టర్లు మాత్రం దీన్నో ఆదాయవనరుగా చూస్తున్నారు. పుట్టబోయేది అమ్మాయి అని తేలితే కమిషన్లకు కక్కుర్తి పడి భ్రూణహత్యలకు పాల్పడుతున్నారు. కొంత మంది వైద్యరంగంలో మాఫియాగా ఏర్పడి ధనార్జనే ధ్యేయంగా వ్యవహరించారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు సంబంధిత అధికారులు కన్నీళ్లు హడావుడి చేస్తున్నారు. తర్వాత చూసి చూడనట్లు వ్యవహిస్తున్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో హాలియా పట్టణ కేంద్రం లింగ నిర్ధారణకు, అబార్షన్లకు కేరాఫ్గా మారింది. ఆస్పత్రులు భ్రూణ హత్యలకు ప్రసిద్ధి చెందాయి. ఇటీవల తిరుమలగిరి సాగర్ ప్రాంతంలోనూ లింగనిర్ధారణ పరీక్షలు ఉన్నాయి. కొంతమంది ఆర్ఎంపీ మిడియేటర్లుగా ఉంటూ ఈ దందా సాగిస్తున్నారు.అబార్షన్ చేయటానికి ఒక్కొక్కరి నుంచి రూ.25వేల వసూలు..లింగ నిర్ధారణ పరీక్షలు చేసి..అబార్షన్ సాగర్ నియోజకవర్గ హాలియా పట్టణ కేంద్రం చుట్టుపక్కల ప్రాంతాల్లో ఆర్ఎంపీలు వైద్యులుగా కన్నా కమిషన్ ఏజెంట్లుగానే ఎక్కువ సంపాదిస్తున్నారు. ఇక్కడ జరిగే మరో దారుణం.. కొన్నిసార్లు స్కానింగ్లో అమ్మాయన్న విష యం స్పష్టంగా తేలకపోయినాడఅబార్షన్ డబ్బుల కోసం గర్భస్థ శిశువు అమ్మాయే అని చెబుతున్నారు కొందరు వైద్యులు.అబార్షన్ పూర్తయ్యాక అసలు విషయం తెలిసినా తల్లిదండ్రులు ఏం చేయలేక తేలుకు టిన దొంగల్లా ఉండిపోతున్నారు. ఆడపిల్లా? మగపిల్లాడా అని చెప్పటానికి కోడ్ లాంగ్వేజ్..అసలు లింగనిర్ధారణ చేయడం, ఆడపిల్ల అని తేలితే అబార్షన్ చేయడం చట్టవిరుద్ధమని తెలిసినా.. ఆర్ఎంపీల మధ్య వర్తిత్వం లేకుండా వచ్చే గర్భిణులకు లింగనిర్ధారణ పరీక్షలు జరిపినప్పటికీ పుట్టబోయే బిడ్డ ఆడా, మగా అన్నది చెప్పరు.ఆర్ఎంపీ ద్వారా వస్తే మాత్రంపుట్టబోయేది ఎవరో తెలుసుకోవడం చిటికెలో పని. అయితే ఇది చట్టరీత్యా నేరం కాబట్టిఎవరూ నేరుగా మాట్లాడుకోరు. ఎలాంటి వైద్య పరమైన రసీదులూ ఉండవు. పుట్టబోయేది ఎవరో తెలుసుకునేందుకు డాక్టర్లకు, రోగులకు మధ్య ఓ కోడ్ లాంగ్వేజ్ ఉంటుంది. చిటికెనవేలు చూపిస్తే అబ్బాయిని, రెండు వేళ్లు చూపిస్తే పాప అన్నది అక్కడికి వచ్చిన అందరికీ అర్థమవుతుంది.ఆర్ఎంపీలు అనేకమంది ప్రయివేట్ నర్సింగ్ హోమ్లకు కమిషన్ ఏజెంట్లుగా పనిచేస్తూ భారీగా సంపాదిస్తున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు,ఆడపిల్లంటే చిన్నచూపు, ప్రజల్లో అవగాహనారాహిత్యం వంటివి ఆర్ఎంపీలకు, అక్రమంగా డబ్బులు సంపాదించాలనుకునే డాక్టర్లకు వరంగా మారుతున్నాయి. వైద్యారోగ్య శాఖ అధికారులు ప్రైవేటు ఆసుపత్రులపై అరకొర నిఘా వేస్తున్నారు.నిబంధనలు అతిక్రమించిన ఆసుపత్రి లపై నామమాత్రపు చర్యలు తీసుకుంటున్నారనే ఆరోపణలు ఇప్పుడు బలంగా వినిపిస్తున్నాయి. 'దొరికితేనే దొంగ.. లేకపోతే దొర..' అన్న చందాన ఆసుపత్రి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అక్రమ మార్గం పట్టిన వైద్యులు, సిబ్బంది భ్రూణ హత్యలు చేసి శిశువులను చిదిమేస్తుంటే, ఆ అమానుషాన్ని ఆపాల్సిన వైద్యారోగ్య శాఖ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ముడుపులకు ఆశపడుతున్నారు. దీంతో సామాన్యుల ప్రాణాలు గాలిలో దీపాలవుతున్నాయి. ప్రైవేట్ హాస్పిటల్స్ కాసుల దందాలో భాగం అవుతున్న ఆర్ఎంపీలకు చెక్ పెడితే అక్రమ అబార్షన్ అపడమే కాదు నకిలీ వైద్యుల ఆగడాలను అరికట్టవచ్చంటున్నారు. పల్లెల్లో ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా ముందుగా గుర్తొచ్చేది ఆర్ఎంపీ డాక్టర్లే.దేవుళ్లను ఎంతగా నమ్ముతారో అంతకన్నా ఎక్కువగా గ్రామాల్లో ఆర్ఎంపీలను నమ్ముతారు. కుటుంబంలో ఎవరికీ ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా ఆర్ఎంపిల దగ్గరకు పరుగెత్తుకుని వెళ్తారు. అయితే ఆ గుడ్డి నమ్మకమే ఆర్ఎంపీ డాక్టర్లకు కాసుల వర్షం కురిపిస్తుండగా కొన్నిసార్లు రోగుల ప్రాణాల మీదకు తెచ్చిపెడుతుంది. పల్లెల్లో ఆర్ఎంపిల క్లినిక్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తుండగా ఓ తెలుగు సిని మాలో చూసినట్లు అర్హత లేని శంకర్ దాదా ఎంబీబీఎస్ డాక్టర్లు ఇంజక్షన్ల దగ్గర నుండి మొదలుకొని సున్తి వంటి చిన్నపాటి ఆపరేషన్లు వరకు ఎంచక్కా చేసేస్తున్నారు. మరికొందరు అదే క్లినిక్కు అనుబంధంగా మెడిక ల్ షాప్స్, పాథాలజి లాబ్స్ నిర్వహిస్తూ రోగ నిర్ధారణ పరీక్షలు చేసేస్తున్నారు.గ్రామాల లో ఆర్ఎంపీల వద్ద వైద్యం చేయించుకొని రోగం ముదిరిపోయాక డాక్టర్ల దగ్గరికి పరిగెత్తేవారు చాలా మందే ఉన్నారు. అసలు ఆర్ఎంపీల వైద్యంతోనే ప్రాణం మీదికి తెచ్చుకొనే వాళ్లు కూడా ఉ న్నారు. దీనికి కారణం జిల్లాలో జనాభాకు తగ్గట్టు వైద్యు లు లేకపోవడమే. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గరి నుంచి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి దాకా అన్ని స్థాయిల్లో సరైన వైద్యం అందుబాటులో లేదు.ఇది నల్లగొండ జిల్లా లో ఆర్ఎంపీలకు కలిసి వచ్చింది. జబ్బు చేశాక దూర ప్రయాణం చేయడానికిఓపిక లేక కొందరు... ప్రైవేటు ఆస్పత్రులంటే బిల్లులకు జడిసి ఇంకొందరుఊళ్లలోఅందుబాటులోఉండేఆర్ఎంపీల దగ్గరే వైద్యం చేయించు కుం టున్నారు. ఇదే అదునుగా వారు రోగుల నుంచి డబ్బులు దండుకుం టున్నారు.పట్టణాల్లో ఉండే ప్రైవేటు, కార్పొరేటు ఆస్పత్రుల యాజమాన్యాలతో.. వైద్యులతో కుమ్మక్కయి ఫలానా ఆస్పత్రికి వెళ్లండ ని రోగులను పంపిస్తున్నారు. ఆర్ఎంపీలు పంపిన రోగి వద్ద నుంచి ఆ ఆస్పత్రులు పరీక్షలు, స్కానింగ్లు అంటూ రూ.వేలకు వేలు గుంజుతున్నాయి. అందులో కొంతమొత్తం వీరికి కమిషన్గా చెల్లిస్తున్నాయి. ఆర్ఎంపీలు, ప్రైవేటు ఆస్పత్రుల వ్యాపారం మూడు పూవులు, ఆరుకాయలుగా సాగుతోంది.పట్టణాల్లో ఆస్పత్రి యాజమాన్యాలు ఓ నలుగురు పీఆర్వోలను నియమించుకుని, ఊరూరా తిరిగి గ్రామాల్లో ఉ ండే ఆర్ఎంపీలను కలిసి సంబంధాలు పెట్టుకుంటు న్నాయి. రోగులను తమ ఆస్పత్రులకు పంపేలా ఒప్పందం కుదుర్చుకుంటున్నాయి. వీటినే 'రెఫరల్' అంటారు.వీళ్లు పంపే రోగుల నుంచి వసూలు చేసే బిల్లుల్లో 30 నుంచి 40 శాతం ఆర్ఎంపీలకు రెఫరల్ చార్జీలుగా ఆస్పత్రి యాజమాన్యాలు ముట్టజెపు తున్నాయి. ఈ డబ్బుకు అలవాటు పడిన ఆర్ఎంపీలు అవసరం ఉన్నా లేకపో యినా తమ వద్దకు వచ్చే రోగులను పట్టణా ల్లోని ఆస్పత్రులకు పంపించడం మామూలైంది. ఈ మెడికల్ దందాతో సామాన్యులు దగా పడుతున్నారు.

## బ్యాంకింగ్ నుంచి వ్యవసాయంలో...

మహబూబ్ నగర్ , మే 9, నాగర్కర్నూలు జిల్లా చారుగొండ మండలం జూపల్లికి చెందిన రైతు రంగప్రసాద్కు 70 ఎకరాల వ్యవసాయ భూమి ఉ ంది. రంగప్రసాద్ తనకున్న వ్యవసాయ భూమిలో మొక్కజొన్న విత్తులు విత్తాడు. అది ఏపుగా పెరిగింది. ఆ విత్తనాలు పక్కనే టొమాటో మొక్కలు కూడా నాటాడు. ఇలా టొమాటో, మొక్కజొన్న తోడూ నీడగా ఎదగసాగాయి. ప్రస్తుతం వేసవి కావడంతో పక్కనే ఏపుగా పెరిగిన మొక్కజొన్న మొక్కలు టొమాటో మొక్కలకు కొండంత అండగా నిలిచాయి. మాడుపగినే ఎండల నుంచి టొమాటో తోటను కాపాడుకోవటానికి రైతు రంగప్రసాద్ ఈ వినూత్న ఉ పాయం ఇది. దూరం నుంచి చేసే ఎవరికైనా అది మొక్కజొన్న తోటలాగే కనిపిస్తుంది. కానీ దగ్గరికి వెళ్తే.. చేనంతా పచ్చగా టొమాటో పంట కనిపిస్తుంది.ఇలా వినూత్న పథంలో వ్యవసాయం చేస్తూ అధిక దిగుబడితో మంచి లాభాలు గడిస్తున్న రంగప్రసాద్ గతంలో బ్యాంకింగ్ రంగంలో ఉ న్నతోద్యోగిగా పనిచేసేవారట. ఆయన నాలుగేళ్ల క్రితం ఉద్యోగం మనేసి సేంద్రియ వ్యవసాయం ప్రారంభించారు. తనకున్న 70 ఎకరాల పొలంలో ఐఫామ్స్ను స్థాపించారు. రకరకాల పండ్ల చెట్లు, కూరగాయలు, నాటుకోళు ,, మేకలు ఇలా రకరకాల పంటలు పండిస్తున్నారు. అంతేనా.. గచ్చిబౌలిలో సొంతంగా స్టోర్ తెరచి తన పొలంలో పండిన పంటలను నేరుగా వినియోగదారులకు విక్రయిస్తున్నారు.ఎండల దాటికి పంటలన్నీ ఎండిపోతున్న తరుణంలో రంగప్రసాద్ మాత్రం టొమాటో, క్యాబేజీ, బ్రకోలి, లెట్యూస్ వంటి పంటలు సాగుచేస్తున్నారు. అయితే ఆయన పండించే అన్ని పంటల్లోనూ ఉత్తర ? దక్షిణ వరుసలుగా మొక్కజొన్న విత్తులు నాటారు. ఇలా ప్రతి 30 రోజులకోసారి కొత్త కూరగాయల ప్లాట్లో మొక్కలు నాటుతూ ఏడాది పొడవునా కూరగాయలు పండిస్తున్నారు. కూరగాయల మొక్కలను నాటేటప్పుడే మొక్కజొన్న విత్తులు కూడా వరుసల మధ్య విత్తుతున్నట్లు ఆయన తెలిపారు. అవసరమైతే మధ్యలో 15 రోజులకోసారి కూడా మొక్కజొన్న విత్తుతామని, అందువల్లనే తన పంట ఎప్పుడు చూసినా రకరకాల ఎత్తుల్లో మొక్కజొన్న మొక్కలు పెరుగుతూ కనిపిస్తాయన్నారు. ఇవి ఏపుగా పెరిగి వాటికి పక్కన ఉన్న కూరగాయ మొక్కలకు నీడను, చల్లదనాన్ని అందిస్తుండటంతో ఎండను తట్టుకొనే శక్తి వస్తోందని అన్నారు. తక్కువ కాలంలో ఏపుగా పెరిగే మొక్కజొన్నతో 3 డిగ్రీల సెల్సియస్ మేరకు పొలంలో ఉష్ణోగ్రత తక్కువగా ఉ ంటుందని.. ఫలితంగా కూరగాయల మొక్కలు సమృద్ధిగా పంటను అందిస్తాయని, ఇదే తన సృజనాత్మకత అని అంటున్నారు.

## నెలకు 4 కోట్ల అద్దె...

హైదరాబాద్, మే 9, (న్యూస్ పల్స్) తాజాగా.. టాప్ ఐటీ సేవల సంస్థల్లో ఒకటైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ హైదరాబాద్ నగరంలో ఓ కార్యాలయ స్థలాన్ని లీజుకు తీసుకుంది. నానక్రామ్గూడ రాజపుష్ప పారడిగ్మ్లో ఏకంగా 10 లక్షల చదరపు అడుగుల కార్యాలయ స్థలాన్ని టీసీఎస్ 15 సంవత్సరాల కాలానికి లీజుకు తీసుకుంది. అయితే ఆఫీస్ స్పేస్ నెలవారీ అద్దె తెలిస్తే షాక్ అవ్వాల్సిందే. ఈ స్థలం కోసం టీసీఎస్ నెలకు రూ. 4.37 కోట్ల అద్దె చెల్లించనుంది. అంతేకాకుండా, ఆరు నెలల అద్దెకు సమానమైన రూ. 26.2 కోట్లను సెక్యూరిటీ డిపాజిట్గా ముందే చెల్లించింది. మె?త్తం ఏడాది కాలానికి 52.44 కోట్లు అద్దె రూపంలో చెల్లించనుంది. రెంటల్ అగ్రిమెంట్ ప్రకారం.. ప్రతి ఏడాది 12 శాతం చొప్పున అద్దె పెరుగుదల ఉ ంటుంది.ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ అయిన రాజపుష్ప గ్రూప్ అభివృద్ధి చేసిన రాజపుష్ప పారడిగ్మ్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ నడిబొడ్డున ఈ కమర్షియల్ బిల్డింగ్ నిర్మించింది. 2022లో నిర్మాణం పూర్తయిన ఈ భవనంలో 19 అంతస్తులు ఉన్నాయి. ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా ఫుడ్ కోర్ట్, గ్రీనరీ, జిమ్, ఏటీఎం వంటి ఆధునిక సౌకర్యాలు కల్పించారు. ఈ భవనం సమీపంలోనే విప్రో, ఐసీఐసీఐ, బ్రాడ్రిడ్జ్, ఇన్ఫోసిస్ వంటి ప్రముఖ కార్పొరేట్ సంస్థలు కూడా ఉన్నాయి. దీంతో ఈ భవనాన్ని భారీ ఎత్తున అద్దె చెల్లించి టీసీఎస్ కంపెనీ లీజుకు తీసుకుంది. ప్రస్తుతం ఈ లీజు వ్యవహారం సోషల్ మీడియాలో వైరల్ అయింది. నెలవారీ అద్దె అన్ని కోట్లా అని చాలా మంది ఆశ్చర్యపోతున్నారు.కాగా, హైదరాబాద్ నగరంలో ఐటీ, రియల్ ఎస్టేట్ రంగాలు ఒకదానికొకటి పోటీ పడుతూ నగర బ్రాండ్ ఇమేజ్ను మరింత పెంచుతున్నాయి. నగరంలో ఐటీ రంగం విస్తరిస్తున్న కొద్దీ రియల్ ఎస్టేట్ రంగానికి కూడా డిమాండ్ పెరుగుతుంది. ఈ పరిణామాల కారణంగా నగరంలో ఊహించిన దానికంటే వేగంగా అభివృద్ధి చెందుతోంది.

# అయిన వాళ్లకే ఇందిరమ్మ ఇళ్లు



వరంగల్, మే 9, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా గందరగో ళంగా మారిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లావ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టు కింద మండలానికి ఒక ఊరు చొప్పున ఎంపిక చేసిన గ్రామాల్లోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టారని, మిగిలిన గ్రామాల్లో రోజుకోతీరుగా నిబంధనల పేరుతో లబ్ధిదారుల ఎంపికలను తరచుగా మారుస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఒక్కో నియోజకవర్గానికి ఏడాదికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని ప్రకటించారు.ఈ మేరకు మహబూబాబాద్ జిల్లా పరిధిలో 482 గ్రామాలు ఉ ండగా, 6,35,872 మంది జనాభా ఉన్నారు. జనా భా సంఖ్య కు అనుగుణంగా గ్రామాల వారి గా తొలుత ఇండ్ల కేటాయింపు జరిగింది. ఆ మేరకు పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది లబ్ధిదారుల నుండి స్వీకరించిన దరఖాస్తులఆధారంగాఎల్1,ఎల్ 2, ఎల్ 3 కేటగిరీలుగా విభజించి, క్షేత్రస్థాయికి వెళ్లి ఇండ్లు లేని లబ్ధిదారుల ఫోటోలను తీశారు.ఈ రకంగా రూపొందించిన జాబితా చాన్తాడంతగా పెరిగిపోవ డంతో, నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మాత్రమేఏడాదికి ప్రభుత్వం కేటాయిస్తుండడంతో మొదటి సంవత్సరానికి గాను లబ్ధిదారుల తగ్గించేందుకు వడపోవడానికి నిర్ణయించి, అర్హులైన జాబితాలో ఉ న్న లబ్ధిదారులనుఐదుభాగాలుగాచేశారు.ఆ మేర కు మళ్లీ గ్రామాల్లో కేటాయింపు చేసిన ప్రకారం చూస్తే అర్హులైన వారు ఎక్కువగా ఉండడంతో, మళ్లీ వడపోత కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఎంపిక చేసిన అర్హులైన లబ్ధిదారుల్లో ఇండ్ల కేటాయింపు సంఖ్యకు తగ్గ ట్టుగా కుదించేందుకు కొత్త మార్గదర్శకాలను ప్రకటించారు. గతంలో ప్రభుత్వం నుండి ఇండ్లు పొందిన వారిని తొలగించారు. అలాగే ఇప్పటికే అనుమతి లేకుండా ఇండ్ల నిర్మాణం చేపట్టిన వారిని పక్కన పెట్టారు. ఆ తర్వాత ట్రాక్టర్, కారు ఉ న్న వారిని తొలగించారు. అలాగే కుటుంబంలో ఎవరైనా ప్రభు త్వ ఉద్యోగి ఉంటే వారిని కూడా పక్కకు పెట్టారు.చివరకు ఒక్క కొడుకు ఉండి పక్క గృహం ఉంటే ఇల్లు మంజూరు చేయకూడదని నిర్ణయించారు. ఈ విధంగా వడ పోసి నప్పటికి గ్రామానికి కేటాయించిన ఇండ్ల సంఖ్యకు, మొదటి విడత అర్హులైన వారికి ఇండ్లు కేటాయించే పరిస్థితి కొన్నిచోట్ల లేకపోగా, మరి కొన్ని చోట్ల సంఖ్య ఎక్కువ ఉండి అర్హులైన లబ్ధిదారుల సంఖ్య తక్కువగా ఉ ండటంతో వచ్చే ఏడాది జాబితాలో ఉన్న వారిని చేర్చుతున్నారు. ఇలా చేర్పులు మార్పులతోనే కాలం వెళ్లదీస్తుండడంతో ఇప్పటికీ అర్హులైన లబ్ధిదారుల ఎంపిక వ్యవహారం ఓ కొలిక్కి రావడం లేదంటున్నారు.దీనితో పైలట్ ప్రాజెక్టు గ్రామాల్లో మినహా ఇతర గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు వ్యవహారం రోజుకో తీరుగా మారుతూ గందరగోళంగా తయారైందనే విమ ర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇందిరమ్మ కమిటీ ప్రతిపాదించిన వారికి పలు గ్రామాల్లో చోటు దక్కడం లేదని, ఇంకొన్ని చోట్ల అనర్హులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ఎంపిక చేస్తున్నా రని విమర్శలు వస్తు న్నాయి. అయితే మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ ప్రొసీడింగ్ ఇవ్వలేదని అధికార వర్గాలు వెల్లడిసు న్నాయి.తాతల కాలం నుండి పాతకా లం మట్టి ఇంట్లోనే ఉంటున్న: మట్టి కొంతమేర కూలిపోతే రేకులు వేసుకొని కాలం వెళ్లదీస్తున్నాం. ఇది తప్ప నాకు ఎక్కడ కూడా సెంటు భూమి లేదు. అయినా నాకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించలేదు. మా ఊర్లో అత్యంత పేదల్లో నేనొక్కడిని. ఫోటో తీసుకుని వెళ్లారు. ఇల్లు గురించి అడిగితే ఎవరు సరిగ్గా సమాధానం చెప్పడం లేదు. దయచేసి నాకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించి పుణ్యం కట్టుకోండి.

## విద్యార్థులారా జర భద్రం!

**విద్యార్థులు వేసవి సెలవుల లో జాగ్రత్తలు వహించాలి. ముందే సూచనలు చేసిన వన్ టౌన్ సీఐ. ఇంద్రసేనారెడ్డి.**

గోదావరిఖని:మైనర్లు, విద్యార్థులు, వేసవి సెలవులలో బంధువులకు ఇంటికి వచ్చిన విద్యార్థులు వేసవికాలంలో తగు జాగ్రత్తలు తీసుకుంటేనే ఎలాంటి సంఘటనలు జరగకుండా ఉంటాయి.తల్లిదండ్రులదే పూర్తి బాధ్యత.వేసవికాలంలో సెలవులకు ఇంటికి వచ్చిన వారిని జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఎంతైనా ఉంది. ముఖ్యంగా వారికి వాహనాలు చేతికివ్వడం. విహారయాత్రల పేరిట ఇతర ప్రాంతాలలో పోయి ప్రాణాల మీదికి తెచ్చుకున్న సంఘటనలు ఎన్నో కనిపిస్తున్నాయి. వారిని అదుపులో పెట్టడమే కాకుండా వాహనాలు ఇవ్వకపోవడం ఎంతైనా మంచిది, అంతేకాకుండా పిల్లల చేతికి డబ్బులు ఇవ్వకపోవడం, అర్ధరాత్రి వరకు వాహనాలపై తిరగకుండా చూడవలసిన తల్లిదండ్రుల పైన ఎంతైనా ఉందని పలువురు అంటున్నారు.ప్రమాదాలు జరిగితే ఎవరు ఏం చేయలేరాని జీవితాంతం మానసిక బాధ తప్పదని కొందరు అంటున్నారు.డ్రైవింగ్ వస్తే చాలు.విద్యార్థులకు డ్రైవింగ్ వస్తే చాలుఏలాంటి రూల్స్ వారికి అవసరం లేదు, లైసెన్సు లేకున్నా, సిగ్నల్స్ తో పని లేకుండా వాహన మీద త్రిబుల్ రైడింగ్ చేస్తూ ఏలాంటి నిబంధనలు పాటించకుండా వాహనాలు నడుపుతూ ప్రమాదాలు గురైన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. మైనర్లు కు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వడం కారణంగానే యాక్సిడెంట్లు జరుగుతున్నాయని . పలువురు అంటున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు నడుపుతున్నారని సంతోషంలో ఉంటున్నారు. కానీ ఏదైనా సంఘటన జరిగినప్పుడు బాధపడాల్సింది కూడా వాళ్లే తల్లిదండ్రులు వేసవికాలంలో పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాల్సిన పూర్తి బాధ్యత తల్లిదండ్రులపై ఉందా అని పలువురు అంటున్నారు.హద్దు మీరితే కఠిన చర్యలు.విద్యార్థులు, మైనర్లు, యువకులు,బంధువుల ఇంటికి వచ్చిన వారు ఎవరైనా హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవని స్థానిక వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి ముందస్తుగానే హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడిపితే చట్టరీత్యా వారిపై తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని. మైనర్లు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, సెల్ మాట్లాడుతూ వాహనం నడిపిన ట్రాఫిక్ రూల్స్ పాటించకపోయిన త్రిబుల్ రైడింగ్ తో పట్టుబడిన వాహనం ఇచ్చిన వారిపై, తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వబడుతుంది. మైనర్లు అర్ధరాత్రి వరకు తిరగబద్దని తల్లిదండ్రులు చెప్పాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించవలసిన అవసరం ఉంది. నిబంధనలకు విరుద్ధంగా పట్టుపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు చట్టపరమైన చర్యలు తీసుకోబడును.

## రైతులు భూ సమస్యలపై దరఖాస్తు చేసుకోవాలి : ఆర్డీఓ నరసింహారావు

బోనకల్లు, మే 09 : భూ సమస్యలు ఉన్నవారు భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తు చేసుకోవాలని ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు అన్నారు. శుక్రవారం బోనకల్లు మండలంలోని చొప్పకట్లపాలెం, నారాయణపురం గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతులు భూ సమస్యలపై చేసిన దరఖాస్తులను ఆర్డీఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూ భారతి చట్టం రైతులకు ప్రయోజనం కలిగిస్తుందన్నారు.గతంలో మిస్సింగ్ సర్వే నంబర్లు, పాస్ పుస్తకాలు రానివారు, వివిధ సమస్యలపై ఆధారాలతో



కూడిన సమాచారాన్ని దరఖాస్తులో పొందపరచాలన్నారు. దరఖాస్తును పరిశీలించి రైతులకు భూ సమస్యలను పరిష్కరించడానికి అవకాశం ఉంటుందన్నారు. తప్పనిసరిగా రైతులు దరఖాస్తులు ఇచ్చిన వెంటనే అధికారులు రసీదు ఇవ్వాలన్నారు. ఈ సదస్సులో బోనకల్లు తాసీల్దార్ అనిశెట్టి పున్నంచందర్, మధిర తాసీల్దార్ రాచబండి రాంబాబు, ఆర్ఐలు మైథిలి నవీన్కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు చెయ్యడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం : ఎర్రబెల్లి



హసన్పర్తి : ధాన్యం కొనుగోలు సెంటర్లో ధాన్యాన్నీ కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫల మైందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దుయ్యబట్టారు. రెండో డివిజన్ వంగపహాడ్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో కనీసం గన్నీ సంచులు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. కాగా, కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైసు మిల్లులకు తరలించేందుకు లారీలు లేక నానాయాతన పడుతున్నారని, తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## మళ్లీ సైన్యంలో చేరేందుకు సిద్ధం.. మాజీ సైనికుల మనోగతం

ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత్–పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్రతీకారం తీర్చుకోవాలన్న వాంఛతో భారత్పై క్షిపణుల దాడికి దిగింది. కానీ దుస్సాహసంతో కాలుదువ్విన పాకిస్థాన్కు భారత్ గట్టి గుణపాఠం చెబుతోంది. పాక్ దాడులను సమర్థంగా తిప్పికొడుతూ.. ఆపరేషన్ సిందూర్ను మరింత ముందుకు తీసుకెళ్తున్నది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్తో పోరుపై పలువురు మాజీ సైనికులు నమస్తే తెలంగాణతో తమ అభిప్రాయాలను పంచుకున్నారు.



# యాక్టివ్ పాలిటిక్స్ కు దూరమేనా...



విజయవాడ, మే 9, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకోన్నారని తెలిసింది. ఇక దేశ రాజకీయాల వైపు చూస్తున్నారా? కేంద్ర మంత్రిగా వెళ్లాలనుకుంటున్నారా? అంటే జరుగుతున్న పరిణామాలు అదే చెబుతున్నాయి. రానున్న కాలంలో ఇక్కడ జనసేన, టీడీపీ, బీజేపీ కలసి పోటీ చేసినప్పటికీ తాను రాష్ట్ర రాజకీయాల నుంచి దూరంగా ఉండాలని ఆయన భావిస్తున్నట్లు తెలిసింది. ఆంధ్రప్రదేశ్ లో ఉప ముఖ్యమంత్రిగా ఉండే కంటే కేంద్రంలో మంత్రి పదవి తీసుకుని దేశ వ్యాప్తంగా పర్యటిస్తూ ఇటు బీజేపీతో పాటు జనసేనను కూడా బలోపేతం చేయాలని ఆయన భావిస్తున్నారని అంటున్నారు. అందుకోసమే తన సోదరుడు నాగబాబును ఇక్కడి పార్టీని పర్యవేక్షించేందుకు ఎమ్మెల్సీ చేశారంటున్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఎన్నాళ్లున్నా ఇక ఉప ముఖ్యమంత్రి పదవితో సరిపెట్టుకోవాల్సి వస్తుంది. పార్టీ అభిమానులు, కాపు సామాజికవర్గం నుంచి తనను ముఖ్యమంత్రి కావాలని బలంగా కోరుకుంటున్నారు. కానీ అనుభవం ఉన్న చంద్రబాబు ఉన్నసమయంలో తాను ముఖ్యమంత్రి పదవి చేపట్టలేరు. అందుకే పవన్ కల్యాణ్ కూడా తరచూ మరో పదిహేనేళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉండి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని చెబుతున్నారంటున్నారు. చంద్రబాబు ఇక్కడ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ తాను కేంద్ర మంత్రిగా వెళితే రాష్ట్రానికి కూడా కొంత ప్రయోజనం చేకూరుతుందని భావిస్తున్నారు. దీంతో పాటు ఇక్కడ తన సోదరుడు నాగబాబును మంత్రిని చేస్తే ఆయన పార్టీతో పాటు కూటమి నేతలకు దగ్గరగా ఉండే అవకాశముంటుందని ఆలోచిస్తున్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పదవి అంటే ఆరోవేలుగా అందరూ అభివర్ణిస్తారు. మంత్రికి మించి ఉప ముఖ్యమంత్రికి ప్రత్యేకించి ఎటువంటి అధికారాలుండవు. అదే కేంద్ర మంత్రి అయితే ముఖ్యమంత్రి తో సమానమైన హోదా ఉంటుంది. దీంతో పాటు ప్రొటోకాల్ కూడా ఉంటుంది. చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం, తనను అభిమానించడం వల్లనే కొంత ప్రాధాన్యత ఇస్తున్నా ఈ పదవి అంటేనే పవన్ కల్యాణ్ కు మొహం మొత్తిందని అంటున్నారు. ఎన్నాళ్లు చేసినా ఉప ముఖ్యమంత్రి పదవితో సరిపెట్టుకోవాల్సి వస్తుంది తప్ప ఎదుగుదల ఉండదని, అదే మోదీ కేబినెట్ లోకి వెళితే కొంత ఇమేజ్ కూడా పెరుగుతుందని పవన్ కల్యాణ్ భావిస్తున్నారని సమాచారం. అయితే ఇప్పటికిప్పుడు కాకపోయినా వచ్చే ఎన్నికల్లో పార్లమెంటు కు పోటీ చేయాలన్న ఆలోచన చేస్తున్నారని అంటున్నారు. మరోసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి ఖచ్చితంగా వస్తుందన్న నమ్మకమే ఈ ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. అందుకే పవన్ కల్యాణ్ బీజేపీ లైన్ లోకి వెళ్లారంటున్నారు. సనాతన ధర్మం అంటూ ఆయన నినాదాన్నిచేయడం కూడా ఇందులో భాగమేనని చెబుతున్నారు. మరొకవైపు నరేంద్ర మోదీ కూడా తనంటే మంచి అభిప్రాయం ఉంది. మోదీ గుడ్ లుక్స్ లో ఉన్నారు. ఈ సమయంలో మోదీ కేబినెట్ లో మంత్రిగా చేరితే కొంత వెసులుబాటు దొరుకుతుందని, రాష్ట్ర రాజకీయాలకు అవసరమైతే తర్వాత రావచ్చన్న యోచనలో పవన్ కల్యాణ్ ఉన్నారంటున్నారు. మొత్తం మీద పవన్ కల్యాణ్ వచ్చే ఎన్నికల్లో కాకినాడ పార్లమెంటు నుంచి పోటీ చేస్తారన్న ప్రచారం కూడా ఊపందుకుంది.

# జనాలకు దూరంగా మంత్రులు

నెల్లూరు, మే 9, కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రమే యాక్టివ్ గా ఉంటే సరిపోదు. మంత్రివర్గంలోని అందరు సభ్యులు సమిష్టిగా అడుగులు వేస్తేనే కూటమి ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో గట్టెక్కుతుంది. వన్ మ్యాన్ షో ఇప్పుడు పనికి రాదు. గత ప్రభుత్వంలో జరిగిన లోటు పాట్లు ఈ ప్రభుత్వంలో కంటిన్యూ అవుతున్నాయి. చంద్రబాబు నాయుడు ఏ జిల్లాకు వెళ్లినా అక్కడ పార్టీ నేతలు, కార్యకర్తలతో మాత్రం ఖచ్చితంగా సమావేశమవుతున్నారు. కానీ మంత్రులకు మాత్రం తీరిక లేదు. రిబ్బన్ కట్ చేసి జిల్లాల నుంచి వెనుదిరిగి వస్తున్నారు. దీంతో చంద్రబాబు మంత్రుల విషయంలో గత కొన్ని నెలలు చేస్తున్న హెచ్చరికలు కూడా పనిచేయడం లేదన్నది తెలుగుదేశం పార్టీ లో వినిపిస్తున్న టాక్. అనేక జిల్లాల్లో టీడీపీ నేతల మధ్య వైరం తారా స్థాయికి చేరుకుంది. ఒకరంటే ఒకరికి పడటం లేదు. ఎమ్మెల్యేలు కూడా ముఖ్యనేతలను, కార్యకర్తలను కలుపుకుని వెళ్లడం లేదు. ఇసుక, మద్యం వంటి వ్యాపారాల్లో కొందరు ఎమ్మెల్యేలు ఉండి పార్టీ నేతలను, కార్యకర్తలను పట్టించుకోవడం లేదు. ఈ విషయంపై పార్టీ కేంద్ర నాయకత్వానికి అనేక ఫిర్యాదులు అందుతున్నాయి. అనేక చోట్ల గ్రూపులుగా విడిపోయి పార్టీ పిలుపు నిచ్చిన కార్యక్రమాలు కూడా వేర్వేరుగా జరుపుకుంటున్నారు. ఈ విషయం మంత్రుల దృష్టికి వచ్చినా పట్టించుకోవడం లేదు. జిల్లా ఇన్ ఛార్జి మంత్రులు కానీ, ఆ జిల్లాకు చెందిన మంత్రులు కానీ తమకెందుకు వచ్చిందన్న ధోరణిలో ఉన్నారుమరొకవైపు కూటమి నేతల మధ్య కూడా సయోధ్య లేదు. అనేక జిల్లాల్లో విడివిడిగానే పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఎవరి జెండా వారిదే. ఎవరి అజెండా వారిదే. ఈ విషయంలోనూ మంత్రలు పట్టించుకోవడం లేదు. చంద్రబాబు పార్టీ అధినేతగా చిన్న చిన్న విషయాలను సర్దు చాటు చేసే సమయం ఉండదు. వాటిని మంత్రులు దగ్గరుండి సమయం వెచ్చించి కూర్చుని మనసు పెట్టి పని చేస్తే చాలా వరకూ విభేదాలు సమసిపోతాయి. చిన్న చిన్న సమస్యలే అయినా వాటిని పరిష్కరించే వారు లేక మరింత తీవ్రమై గ్యాప్ పెరిగి పార్టీకి నష్టం చేకూర్చే విధంగా తయారవుతున్నాయి. ఈ ప్రభావం వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా ఉండే అవకాశముంది. మంత్రులకు ఫ్రీ హ్యాండ్ లేదా? అంటే దానికి పార్టీ నాయకత్వం నుంచి ఒకటే సమాధానం వస్తుంది. అసలు సమస్యపై దృష్టి పెడితే కదా? అది తీవ్రమైనదా? లేదా చిన్న సమస్య అని తెలిసేది అని సీనియర్ నేత ఒకరు వ్యాఖ్యానించారు. అసలు ప్రయత్నించకపోవడమే ఈ పరిస్థితికి కారణమని అంటున్నారు. గతంలోనూ వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నియోజకవర్గాలలో పార్టీ నేతల మధ్య నెలకొన్న విభేదాలే మొన్నటి ఎన్నికల్లో ఆ పార్టీ కొంప ముంచాయి. ఇప్పుడు అదే పరిస్థితి టీడీపీలోనూ ఉంది. అందుకే మంత్రి వర్గ సమావేశంలో చంద్రబాబు ఈ విషయంలో మంత్రులకు క్లాస్ పీకారని చెబుతున్నారు. ఏదైనా పెద్ద సమస్య ఉంటే తన వద్దకు తేవాలని, చిన్న సమస్యలను అక్కడిక క్కడే పరిష్కరించాలని చెబుతున్నా మంత్రులు చెవికి ఎక్కించుకోవడం లేదు.

# ఇక సీరియస్ యాక్షన్



విజయవాడ, మే 9, వైసీపీ అధినేత వైఎస్ జగన్ నేడు తరచూ ఒకే మాట చెబుతున్నారు. తాను మారానని అంటున్నారు. అంటే గతంలో తాను చేసిన తప్పులేమిటో ఆయన అర్థం చేసుకునట్లే ఉంది. ఎందుకంటే మారానంటూ ఆయన ఏ నేతలతో సమావేశమైనా ఇదేరకమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. నేతలకు దూరంగా ఉండటం, కార్యకర్తలతో టచ్ మీ నాట్ అంటూ వ్యవహరించడంతో పాటు ప్రజలకు కూడా దూరమై కేవలం తాడేపల్లి లోని క్యాంప్ కార్యాలయానికే ఆయన అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు పనిచేశారు. అప్పుడు ఎవరి మాట చెవికెక్కించుకోలేదు. అధికారులను చుట్టూపెట్టుకుని వారు ఆడినట్లే ఆడారు. దాని ఫలితంగానే దారుణమైన ఓటమిని చవి చూడాల్సి వచ్చింది. దీంతో పాటు చుట్టూ కోటరీ కూడా జగన్ ఓటమికి కారణమయింది. క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులు జగన్ దృష్టికి వారు తీసుకెళ్లలేదు. అంతేకాదు.. జగన్ ఏం చెప్పినా దానికి ఊ కొట్టడమే తప్పించి అలా కాదు.. ఇలా చేస్తే బాగుంటుందన్న సలహాలు, సూచనలు చేసిన వారు కూడా లేరు. అసలు జగన్ వింటారని అనుకోలేం కానీ కానీ కనీసం ఆ ప్రయత్నం చేసిన నేతలు కూడా లేరు. అధికారంలో ఉన్నప్పుడు ఆ వ్యవహారం నడిచింది. అయితే అధికారం కోల్పోయిన తర్వాత తాను ఏం తప్పలు చేశారో ఇప్పుడు అర్థమవుతుంది. తాను తీసుకున్న నిర్ణయాలతో ఎంత మంది బాధపడ్డారు.. తన విజయం కోసం పనిచేసిన వారే ఆర్థికంగా నష్టపోయారన్న విషయం జగన్ కు ఇప్పటి కాని తెలిసి రాలేదుదీంతో రాష్ట్రంలో సంక్షేమ పథకాలను భారీ స్థాయిలో అమలు చేసినా ప్రజలు గెలిపించకపోవడానికి అనేక కారణాలున్నాయి. నలభై శాతం ఓట్లు వచ్చాయని, మూడు పార్టీలు కలవడంతోనే కూటమి గెలిచిందని నచ్చ చెప్పుకున్నప్పటికీ నాడు తాను చేసిన పనుల కారణంగానే పది శాతం ఓట్లు పూర్తిగా దూరమయ్యాయన్నది అర్థమయింది. ప్రధానంగా మధ్యతరగతి, కొన్ని సామాజికవర్గాల వారిని జగన్ కావాలని దూరం చేసుకున్నారు. ఇక అనేక చోట్ల వైసీపీ ఎమ్మెల్యేలు, కొందరు నేతలు భూ కబ్జాలకు పాల్పడుతున్నా పట్టించుకోలేదు. ఒకటి రెండు ఫిర్యాదులు వచ్చినా భూ కబ్జాలు చేసిన వారిని వెనకేసుకు వచ్చారు. దీంతో తమఆస్తులకు రక్షణ లేకుండా పోయిందన్న అభద్రత నెలకొంది. మరొక వైపు వాలంటీర్లు దారుణంగా పార్టీని దెబ్బతీశారు. తాజాగా మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ కూడా వాలంటీర్ల వల్లనే తాము ఓడిపోయామని చెప్పారంటే జగన్ కు అర్థం కాకుండా ఉంటుందా? వాలంటీర్లే అన్నీ పనులు చేస్తుంటే కార్యకర్తలతో ప్రజలకు పనిలేకుండా పోయింది. ఎమ్మెల్యేలు ఉత్సవ విగ్రహాలుగా మారిపోయారు. దీంతో మరొకసారి తాను గెలుద్దామని అనుకుంటే.. వాలంటీర్లు కూడా ఎన్నికల్లో సహకరించకుండా ఎన్నికల కమిషన్ ఆంక్షలు విధించింది. దీంతో ఓటర్లు చంద్రబాబు ఇచ్చిన హామీలకు అటు వెళ్లిపోయారు. ఇప్పుడు జగన్ మారారంటున్నారు. అధికారంలోకి వస్తే తాను కార్యకర్తలకు పెద్దపీట వేస్తానని చెబుతున్నారు. వారికి ప్రాధాన్యత ఇస్తానని అంటున్నారు. అదే సమయంలో తనను నమ్ముకున్న వారికి అన్యాయం చేయనని పదే పదే చెబుతున్నారు. మరి ఏం జరుగుతుందన్నది భవిష్యత్ సమాధానం చెప్పాల్సి ఉంటుంది.

# సీనియర్లు రాజకీయ సన్యాసం



విశాఖపట్టణం, మే 9 వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దూకుడుగా నిర్ణయాలు తీసుకుంటోంది. ఓటమి నుంచి చాలా రకాలుగా గుణ పాఠాలు నేర్చుకుంది. ముఖ్యంగా అధినేత జగన్మోహన్ రెడ్డి ఓటమి బాధ నుంచి బయటకు వచ్చారు. పార్టీని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రాజకీయంగా కూడా వేగం పెంచుతున్నారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న తరుణంలో ప్రజల మధ్యకు వచ్చి పోరాటం చేయాలని భావిస్తున్నారు. త్వరలో జిల్లాల పర్యటనకు సిద్ధపడుతున్నారు. పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని చూస్తున్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పరిశీలకులను నియమించారు. జిల్లా అధ్యక్షులతో సమన్వయం చేసుకొని పార్టీని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అనుబంధ విభాగాలను భర్తీ చేయాలని చూస్తున్నారు. ఇవి కొలిక్కి వచ్చిన తరువాత జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టనున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీని వచ్చే ఏడాది జూలైలో నిర్వహించాలని భావిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. జూలై 8న వైయస్సార్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించాలని ఒక నిర్ణయానికి వచ్చారు. పార్టీ ముఖ్య నేతల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఒకరకంగా పార్టీ ప్లీనరీని ఎన్నికల శంఖారావంగా జగన్ భావిస్తున్నారు. అందుకే ఘనంగా నిర్వహించి పార్టీ శ్రేణులతో పాటు ప్రజలకు ఎన్నికల పిలుపు ఇవ్వాలని చూస్తున్నారు. తెలుగుదేశం మహానాడు తరహాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీని నిర్వహించాలని చూస్తున్నారు. తద్వారా 2027 పాదయాత్ర ప్రకటన బహిరంగంగా అక్కడే ఇవ్వాలని భావిస్తున్నారు. 2017లో పాదయాత్ర ప్రకటన ఇలానే ప్లీనరీలో చేశారు. ఈసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్లేనరీని ఉభయగోదావరి జిల్లాలో నిర్వహించాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉభయ గోదావరి జిల్లాలో భారీ మూల్యం చెల్లించుకుంది. కనీసం ఖాతా తెరవలేదు. టిడిపి కూటమి క్లీన్ స్వీప్ చేసింది. జనసేన హవా ఇక్కడ కనిపిస్తోంది. ఇక్కడ ఆ రెండు పార్టీలతో పోలిస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉంది. పైగా వైయస్సార్ కాంగ్రెస్ కీలక నేతలంతా పార్టీకి గుడ్ బై చెప్పారు. పార్టీ శ్రేణులు సైతం తీవ్ర నిరాశతో ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో అక్కడ ప్లీనరీ నిర్వహించడం ద్వారా.. సరికొత్త సంకేతాలు పంపించాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారుప్రస్తుతం ఉభయగోదావరి జిల్లాల్లో కూటమి పార్టీల మధ్య సరైన సమన్వయం లేదు. ఒక్క పిఠాపురంలో తప్పించి.. మిగతా నియోజకవర్గాల్లో విభేదాలు కొనసాగుతున్నాయి. దానిని క్యాష్ చేసుకోవడం ద్వారా.. అసంతృప్త నేతలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు తిప్పాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. 2029 ఎన్నికల్లో ఉభయగోదావరి జిల్లాలే కీలకమని భావిస్తున్నారు. అందుకే అక్కడ ప్లీనరీ నిర్వహించాలని సూత్రప్రాయంగా ఒక నిర్ణయానికి వచ్చారు.

# ఉభయగోదావరి జిల్లాలే లక్ష్యంగా పావులు

కాకినాడ, మే 9, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దూకుడుగా నిర్ణయాలు తీసుకుంటోంది. ఓటమి నుంచి చాలా రకాలుగా గుణ పాఠాలు నేర్చుకుంది. ముఖ్యంగా అధినేత జగన్మోహన్ రెడ్డి ఓటమి బాధ నుంచి బయటకు వచ్చారు. పార్టీని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రాజకీయంగా కూడా వేగం పెంచుతున్నారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న తరుణంలో ప్రజల మధ్యకు వచ్చి పోరాటం చేయాలని భావిస్తున్నారు. త్వరలో జిల్లాల పర్యటనకు సిద్ధపడుతున్నారు. పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని చూస్తున్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పరిశీలకులను నియమించారు. జిల్లా అధ్యక్షులతో సమన్వయం చేసుకొని పార్టీని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అనుబంధ విభాగాలను భర్తీ చేయాలని చూస్తున్నారు. ఇవి కొలిక్కి వచ్చిన తరువాత జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టనున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీనివచ్చే ఏడాది జూలైలో నిర్వహించాలని భావిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. జూలై 8న వైయస్సార్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించాలని ఒక నిర్ణయానికి వచ్చారు. పార్టీ ముఖ్య నేతల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఒకరకంగా పార్టీ ప్లీనరీని ఎన్నికల శంఖారావంగా జగన్ భావిస్తున్నారు. అందుకే ఘనంగా నిర్వహించి పార్టీ శ్రేణులతో పాటు ప్రజలకు ఎన్నికల పిలుపు ఇవ్వాలని చూస్తున్నారు. తెలుగుదేశం మహానాడు తరహాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీని నిర్వహించాలని చూస్తున్నారు. తద్వారా 2027 పాదయాత్ర ప్రకటన బహిరంగంగా అక్కడే ఇవ్వాలని భావిస్తున్నారు. 2017లో పాదయాత్ర ప్రకటన ఇలానే ప్లీనరీలో చేశారు. ఈసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్లేనరీని ఉభయగోదావరిజిల్లాలో నిర్వహించాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉభయ గోదావరి జిల్లాలో భారీ మూల్యం చెల్లించుకుంది. కనీసం ఖాతా తెరవలేదు. టిడిపి కూటమి క్లీన్ స్వీప్ చేసింది. జనసేన హవా ఇక్కడ కనిపిస్తోంది. ఇక్కడ ఆ రెండు పార్టీలతో పోలిస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉంది. పైగా వైయస్సార్ కాంగ్రెస్ కీలక నేతలంతా పార్టీకి గుడ్ బై చెప్పారు. పార్టీ శ్రేణులు సైతం తీవ్ర నిరాశతో ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో అక్కడ ప్లీనరీ నిర్వహించడం ద్వారా.. సరికొత్త సంకేతాలు పంపించాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారుప్రస్తుతం ఉభయగోదావరి జిల్లాల్లో కూటమి పార్టీల మధ్య సరైన సమన్వయం లేదు. ఒక్క పిఠాపురంలోతప్పించి.. మిగతా నియోజకవర్గాల్లో విభేదాలు కొనసాగుతున్నాయి. దానిని క్యాష్ చేసుకోవడం ద్వారా.. అసంతృప్త నేతలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు తిప్పాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. 2029 ఎన్నికల్లో ఉభయగోదావరి జిల్లాలే కీలకమని భావిస్తున్నారు. అందుకే అక్కడ ప్లీనరీ నిర్వహించాలని సూత్రప్రాయంగా ఒక నిర్ణయానికి వచ్చారు. గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతంపై దృష్టి పెట్టారు జగన్మోహన్ రెడ్డి. వైయస్సార్ కాంగ్రెస్ నాయకులకు దిశ నిర్దేశం చేశారు. 2029లో కూటమి తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశం లేదని జగన్మోహన్ రెడ్డి తేల్చేశారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కేసులకు భయపడితే రాజకీయం చేయలేమని ఒక నిర్ణయానికి వచ్చారు. పార్టీని పూర్తిగా బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాలని పార్టీ నేతలకు ఆదేశించారు. 2027 నుంచి పాదయాత్ర 2.0 ప్రారంభిస్తానని కూడా ప్రకటించారు. పార్లమెంటరీ పరిశీలకులు జిల్లా అధ్యక్షులతో కలిసి పని చేయాలని ఆదేశించారు. పార్టీ కమిటీల నియామకాల్లో ఆయా జిల్లా అధ్యక్షులతో కలిసి పని చేయాలని కూడా సూచించారు. 2019 ఎన్నికలకు ముందు ఉన్న వాతావరణం క్రియేట్ చేయాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. ఒకవైపు పాదయాత్ర ద్వారా ప్రజలతో మమేకమై.. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని చూస్తున్నారు. అదే సమయంలో ప్రజల్లో ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకతను వైయస్సార్ కాంగ్రెస్ వైపు టర్న్ చేయాలని భావిస్తున్నారు. మరోవైపు చంద్రబాబు విషయంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. క్యాడర్ కూడా నా దగ్గర నుంచి చంద్రబాబు తరహా రాజకీయాలు ఆశిస్తున్నారని చెప్పుకొచ్చారు. అయితే జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర ప్రకటనపై భిన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# శ్రీలక్ష్మికి కలిసి రాని కాలం

అనంతపురం, మే 9, ఓబులాపురం మైనింగ్ కేసులో గాలి జనార్దన్ రెడ్డి తో పాటు మరో ఐదుగురికి జైలు శిక్ష పడిన సంగతి తెలిసిందే. అయితే అంతకుముందే సీనియర్ ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి ఈ కేసు నుంచి బయటపడ్డారు. కానీ ఆమె తాజాగా చిక్కుల్లో పడ్డారు. ఈ కేసు విషయంలో సుప్రీంకోర్టు నుంచి ఆమెకు షాకింగ్ న్యూస్ వచ్చింది. ఈ కేసు నుంచి గతంలో శ్రీలక్ష్మికి తెలంగాణ హైకోర్టు డిశ్చార్జ్ చేసింది. కానీ హైకోర్టు తీర్పును పక్కన పెట్టిన సుప్రీం కోర్టు.. ఈ కేసులో తీర్పుతో సంబంధం లేకుండా శ్రీ లక్ష్మి పాత్ర పై విచారణ చేయాలని ఆదేశించింది. మరో నెలలో విచారణ పూర్తి చేయాలని సూచించింది. ఓబులాపురం మైనింగ్ పేరుతో గాలి జనార్దన్ రెడ్డి దోపిడీకి పాల్పడ్డారన్న ఆరోపణల మేరకు ఈ కేసు విచారణ సాగింది. ఆ సమయంలో మైనింగ్ శాఖ ఉన్నతాధికారిగా శ్రీలక్ష్మి ఉన్నారు. అర్హత లేకపోయినా గాలి జనార్దన్ రెడ్డికి లీజులు కట్టబెట్టారన్న ఆరోపణలతో.. శ్రీలక్ష్మి పై సిబిఐ కేసులు నమోదు చేసింది. ఓబులాపురం మైనింగ్ కు సంబంధించి శ్రీలక్ష్మి భారీగా అవినీతికి పాల్పడ్డారు అన్న ఆరోపణలు ఉన్నాయి. గాలి జనార్దన్ రెడ్డి నుంచి పెద్ద ఎత్తున ఆర్థిక ప్రయోజనాలు పొందినట్లు కూడా సిబిఐ గుర్తించింది. అయితే ఈ కేసుతో తనకు ఏ సంబంధం లేదని మొదట సిబిఐ కోర్టులో డిశ్చార్జ్ పిటిషన్ వేశారు. కానీ సిబిఐ కోర్టు కొట్టి వేసింది. అదే పిటీషన్ ను హైకోర్టులో వేశారు. దీంతో 2022లో ఆమెను కేసు నుంచి డిశ్చార్జ్ చేస్తూ హైకోర్టు తీర్పు చెప్పింది. దీంతో ఓబులాపురం మైనింగ్ కేసులో శ్రీలక్ష్మి క్లీన్ చీట్ పొందగలిగారు. దీనిని సవాల్ చేస్తూ సిబిఐ సుప్రీం కోర్టులో పిటిషన్ వేసింది. గత కొద్దిరోజులుగా దీనిపై విచారణ కొనసాగుతోంది. కీలక ఆధారాలు చూపడంతో.. సుప్రీంకోర్టుకసిబిఐ కీలక ఆధారాలు చూపింది. హైకోర్టు తాము చూపించిన ఆధారాలను పరిగణలోకి తీసుకోకుండా డిశ్చార్జ్ చేసినట్లు పిటిషన్ లో పేర్కొంది సిబిఐ. విచారణ జరిపిన సుప్రీంకోర్టు హైకోర్టు ఇచ్చిన తీర్పును పక్కన పెట్టింది. మూడు నెలల్లోగా విచారణ చేయాలని సూచించింది. ఆమె నేరప్రమేయంపై సాక్షాలు ఉంటే దోషిగా తేల్చి శిక్ష ఖరారు చేయనున్నారు. ఓబులాపురం మైనింగ్ కేసులో గాలి జనార్దన్ రెడ్డికి సిబిఐ కోర్టు ఏడేళ్ల పాటు జైలు శిక్ష విధించింది. ఆ మరుసటి రోజు శ్రీలక్ష్మి విషయంలో తీర్పు రావడం విశేషం. కర్ణాటక, ఏపీ సరిహద్దుల్లో ఐరన్ ఓర్ ను ఇష్టం వచ్చినట్లుగా తవ్వేసి ఎగుమతి చేసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్ర సరిహద్దులు కూడా చెరిపేసారని సిబిఐ కేసులు నమోదు చేసింది. 2009లో సిబిఐ ఈ వ్యవహారంలో ఎంట్రీ ఇచ్చింది. అప్పటి సీబీఐ జెడి లక్ష్మీనారాయణ గాలి జనార్దన్ రెడ్డిని బళ్లారి నుంచి అరెస్టు చేసి తీసుకెళ్లారు. మూడేళ్లకు పైగా జైల్లో ఉన్న తర్వాత ఆయన బెయిల్ పై విడుదలయ్యారు. తాజాగా ఆయనతోపాటు మరో ఐదుగురికి శిక్ష విధిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.



# ఈ హోంమేడ్ ఫేస్ మాస్క్ తో స్కిన్ కొల్లాజెన్ లెవల్స్ ను పెంచుకోవచ్చు!



మచ్చలేని, నిష్కళంక చర్మాన్ని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. కానీ అందరికీ అది సాధ్యపడదు. మరియు, ప్రతిరోజూ మనం ఎదుర్కొనే మురికి, ధూళి మరియు కాలుష్యం కారణంగా, చర్మ సంరక్షణ అనేది అత్యంత క్లిష్టతరంగా ఉంటుంది. మనం తరచుగా ప్రభావిత ప్రాంతాలను శుభ్రం చేయడం, బ్లీచ్ చేయడం, మరియు ఫేషియల్ చేయించుకోవటం వంటి సౌందర్య చికిత్సలను అనుసరించడం ద్వారా, కొన్ని చర్మ సమస్యలకు దూరంగా ఉండే అవకాశాలు ఉన్నాయి. కానీ వీటి కోసం తరచుగా, వివిధరకాల స్పా మరియు సెలూన్లను సందర్శిస్తుంటాం. ఇవి ఖర్చుతో కూడిన వ్యవహారంగా ఉన్నా, నమ్మదగిన ఫలితాలను మాత్రం ఖచ్చితత్వంతో ఇవ్వలేవు. వాస్తవంగా ఈ సెలూన్ ఆధారిత చికిత్సలు, మీ చర్మానికి హానికలిగించే రసాయనాలతో కూడిన పదార్థాలను కలిగి ఉంటాయి. మరి అలాంటప్పుడు మనం సులభమైన మరియు సరళతరమైన హోంమేడ్ రెమిడీస్ అనుసరించడం ఉత్తమంగా సూచించబడుతుంది. అంతేకాకుండా, దుష్ప్రభావాలులేని చికిత్సను అందించగలిగి, ఆరోగ్యకర చర్మాన్ని నిర్వహించేందుకు అనువుగా ఉంటుంది.సహజసిద్ధమైన పదార్థాలను ఉపయోగించి తయారుచేయగలిగిన, కొన్ని అద్భుతమైన నేచురల్ హోంమేడ్ ఫేస్ ప్యాక్స్ క్రింద పొందు పరచబడ్డాయి. మరిన్ని వివరాలకు వ్యాసంలో ముందుకు సాగండి. 1. అవొకాడో, టమోటో, మరియు ఎగ్ వైట్ :అవకాడో నేచురల్ మాయిశ్చరైజర్ గా పనిచేస్తూ, హైడ్రేటెడ్ గుణాలను కలిగి ఉంటుంది. దీనిలో బీటాకెరోటిన్, లినోలెయిక్ ఆమ్లం, మరియు లెసితిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉన్న కారణంగా, చర్మాన్నినిర్జలీకరణం కాకుండా చూస్తూ, మంచి పోషణను అందివ్వగలుగుతుంది. మీ చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచడానికి, తేమను నిర్వహించడంతోపాటుగా, మంచి పోషణను అందించడానికి టమోటో మరియు ఎగ్ వైట్లను అవకాడోతో కలిపి ఫేస్ మాస్క్ తయారుచేయవచ్చు.కావలసిన పదార్థాలు :? 2 టేబుల్ స్పూన్ల అవకాడో గుజ్జు? 1 ఎగ్ వైట్అనుసరించు విధానం :? ఒక గిన్నెలో అన్ని పదార్థాలను వేసి, వాటిని మిశ్రమంగా కలపండి.? చల్లటి నీటితో కడిగి, మీ ముఖాన్ని తువాలుతో పొడిగా చేసుకోండి.? ఆశించిన ఫలితాల కోసం వారానికి ఒకసారి ఈ పద్దతిని పునరావృతం చేయండి.2. దాల్చిన చెక్క, తేనె, మరియు పసుపు :దాల్చిన చెక్కలోని యాంటీ మైక్రోబయల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు మొటిమలు మరియు ఆక్నే సమస్యను తగ్గించడంలో సహాయపడుతాయి. మరోవైపు, తేనె మరియు పసుపు హానికరమైన ఫ్రీరాడికల్స్ నుండి మన చర్మాన్ని రక్షిస్తుంది. తద్వారా కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచడంలో సహాయపడుతుంది.కావలసిన పదార్థాలు :? 1 టేబుల్ స్పూన్ దాల్చిన చెక్క పొడి? 1 టేబుల్ స్పూన్ తేనె? ఒక చిటికెడు పసుపుఅనుసరించు విధానం : ? ఒక గిన్నెలో దాల్చిన చెక్క పొడి, తేనెను తీసుకుని మిశ్రమంగా కలపండి.? దీనికి కొంత పసుపు చేర్చి, అన్ని పదార్థాలను మరలా కలపండి.? దీన్ని మీ ముఖం మరియు మెడ మీద అప్లై చేసి సుమారు 15 నుండి 20 నిముషాలపాటు అలానే వదిలేయండి.? ఆపై చల్లటి నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోండి.? కోరుకున్న ఫలితాల కోసం వారానికి రెండుసార్లు ఇలా పునరావృతం చేయండి.3. పెరుగు మరియు అరటి :పెరుగు మీ చర్మానికి ప్రయోజనకరంగా ఉండే అనేక విటమిన్స్ మరియు పోషకాలను కలిగి ఉంటుంది. ఇది లాక్టిక్ ఆమ్లాన్ని ప్రధానంగా కలిగి ఉంటుంది. ఇది చర్మ సంరక్షణ ఉత్పత్తులలో వినియోగించే ప్రధాన పదార్థాల్లో ఒకటిగా ఉంటుంది. పెరుగు, ఫేస్ మాస్క్ రూపంలో అప్లై చేసినప్పుడు, మీ చర్మాన్ని ఎక్స్ఫోలియేట్ చేసి, ప్రకాశవంతంగా మరియు కాంతివంతంగా మార్చగలుగుతుంది. అదేవిధంగా తరచుగా ఉపయోగించినప్పుడు మీ చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచడంలో ఉత్తమంగా సహాయపడుతుంది.కావలసిన పదార్థాలు :? 1 టేబుల్ స్పూన్ యోగర్ట్ ( లేదా పెరుగు)? 2 టేబుల్ స్పూన్ అరటి గుజ్జుఅనుసరించు విధానం :? రెండు పదార్థాలను ఒక గిన్నెలోనికి తీసుకుని, వాటిని బాగా బ్లెండ్ చేయాలి.? ఈ పేస్ట్ ను మీ ముఖం మరియు మెడ మీద అప్లై చేయండి.? 20 నిమిషాలపాటు అలానే వదిలేసి, ఆ తర్వాత చల్లని నీటితో కడిగేయండి.? ఆశించిన ఫలితాల కోసం ఈ ఫేస్ మాస్క్ ను వారంలో రెండుసార్లు పునరావృతం చేయండి.4. ఆముదం నూనె, ఆలివ్ ఆయిల్, ఉ నిమ్మ రసం :4. ఆముదం నూనె, ఆలివ్ ఆయిల్, ఉ నిమ్మ రసం :ఆలివ్ ఆయిల్, ఆముదం నూనె, మరియు నిమ్మ, అద్భుతమైన స్కిన్ మాయిశ్చరైజింగ్ గుణాలను కలిగి ఉండడమే కాకుండా, మొటిమలకు కారణమయ్యే బ్యాక్టీరియాను కూడా చంపగలుగుతాయి.కావలసిన పదార్థాలు :? 1 టీస్పూన్ ఆముదం నూనె? 1 టేబుల్ స్పూన్ ఆలివ్ ఆయిల్? 1 టేబుల్ స్పూన్ నిమ్మ రసంఅనుసరించు విధానం :? అన్ని పదార్థాలను ఒక గిన్నెలోనికి తీసుకుని, వాటిని మిశ్రమంగా కలపండి.? బ్రష్ ఉపయోగించి మీ ముఖం మరియు మెడ మీద అప్లై చేయండి.? 20 నిమిషాలపాటు అలానే గాలికి విడిచిపెట్టండి.? ఆ తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. ? ఆశించిన ఫలితాలకోసం వారానికి ఒకటి లేదా రెండుసార్లు ఈ విధానాన్ని పునరావృతం చేయండి.:5. బొప్పాయి, క్యాబేజీ, మరియు రోజ్ వాటర్ :' ఏంజెల్ ఫ్రూట్ ' అని పిలిచే బొప్పాయిలో అనేకరకాల అద్భుతమైన గుణాలతోపాటు, విటమిన్లు మరియు పోషకాలతో లోడ్ చేయబడి ఉంటాయి. క్రమంగా ఫేస్ మాస్కు లేదా ఫేస్ స్క్రబ్స్ రూపంలో సమయోచితంగా ఉపయోగించినప్పుడు మీ చర్మానికి అత్యంత ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పబడుతుంది. డార్క్ స్పాట్స్ మరియు తెల్లమచ్చలను తగ్గించడంతో పాటు, ఇది మీ చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తిని కూడా బూస్ట్ చేస్తుంది. తద్వారా మొటిమలు మరియు ఆక్నే సమస్యకు దూరంగా ఉంచుతుంది.కావలసిన పదార్థాలు :? 2 టేబుల్ స్పూన్ల బొప్పాయి గుజ్జు? 1 టేబుల్ స్పూన్ రోజ్ వాటర్? 1 టేబుల్ స్పూన్ క్యాబేజీ జ్యూస్అనుసరించు విధానం :? ఒక గిన్నెలో క్యాబేజీ రసం, రోజ్ వాటర్ తీసుకుని, ఆ రెండింటినీ మిశ్రమంగా కలపండి.? దీనికి కొన్ని బొప్పాయి గుజ్జును జోడించి, అన్ని పదార్థాలను కలిపి మిశ్రమంగా చేయాలి.? దీన్ని మీ ముఖం మీద అప్లై చేసి 20 నిముషాలపాటు అలానే వదిలేయాలి.? చల్లటి నీటితో కడిగి, తువాలుతో తడిని తొలగించండి.? కోరుకున్న ఫలితాల కోసం వారానికి ఒకసారి ఇలా పునరావృతం చేయండి.6. కలబంద, బియ్యంపిండి, మరియు టీట్రీ ఆయిల్ :కలబంద, చర్మంమీది చారలను మరియు ముడుతలను తగ్గించడానికి సహాయపడగలిగే ఉత్తమ సహజసిద్ధమైన పదార్థాలలో ఒకటిగా ఉంటుంది. అందువలన వృద్ధాప్య సంకేతాలను నిరోధించడంలో ఉత్తమంగా సహాయపడుతుందని సూచించబడుతుంది. ఇది మీ చర్మానికి తేమను మరియు పోషణను అందివ్వడంతో పాటుగా, సన్ బర్న్, టాన్, మరియు స్ట్రెచ్ మార్క్స్ చికిత్సలో కూడా సహాయపడుతుంది. క్రమంగా అలోవేర, బియ్యంపిండి, మరియు టీట్రీ ఆయిల్ ను ఉపయోగించి ఫేస్ మాస్క్ కూడా తయారుచేసుకోవచ్చు - ఇవన్నీ మీ చర్మానికి ప్రయోజనకరంగా ఉండి, అనేక చర్మ సంబంధ పరిస్థితులకు చికిత్స చేయడంలో సహాయపడతాయి.

# మేకప్ అవసరంలేకుండా రేడియంట్ స్కిన్ పొందే గ్రాండ్ మదర్ చిట్కాలు...



అందం విషయంలో ఏ ఒక్కరూ రాజీ పడరు. ఆనాటి కాలం నుండి ఈ నాటి వరకూ ఏ ఒక్కరూ రాజీ పడరు. ఆ విషయం అమ్మమ్మల ఫోటోలను చూసినప్పుడు తెలుస్తుంది. ఆ కాలంలోనే వారు చాలా బ్యూటిఫుల్ గా...గ్లామరస్ గా, సాఫ్ట్ అండ్ రేడియంట్ స్కిన్ కలిగి ఉంటారు. ఆ క్లియర్ నెస్ వారి ఫోటోలను చూసే చెప్పేయవచ్చు. ఎలాంటి బ్యూటీ క్రీములు మరియు మేకప్ ప్రొడక్ట్స్ ఉపయోగించకుండానే వారికి అంత అందం ఎలా సొంతమైంది. ఈ కాలంలో వారి చర్మ సంరక్షణకు లేదా చర్మ అందాన్ని మెరుగుపరచుకోవడానికి ఏవిధమైన కాస్మోటిక్స్, సర్జరీస్, మేకప్ సామాగ్రి, స్కిన్ ప్రొడక్ట్స్ వంటివి ఏవి లేవు . అయినా వారు అంత అందంగా కనబడుటకు కారణం ఏంటని ఆశ్చర్యం కలిగించవచ్చు. అందులో ఆశ్చర్య పడాల్సిన పనిలేదు ఆనాటి కాలంలోని వారు ఎక్కువగా నేచురల్ పదార్థాల మీద మరియు హెర్బల్ ప్రొడక్ట్స్ మీద ఆధారపడే వారు . నేచురల్ పదార్థాలతోనే చర్మం మరియు జుట్టు ఆరోగ్యాన్ని కాపాడుకొనే వారు. అటువంటి నేచురల్ పదార్థాలు మన వంటగదిలోనో లేదా పెరట్లోనో ఉంటాయన్న విషయం మనలో చాలా మందికి తెలియదు. మన వంటగదిలో ఉండే నేచురల్ పదార్థాలే స్కిన్ హెల్త్ కు గ్రేట్ బ్యూటీ ప్రొడక్ట్స్ . ఈ నేచురల్ రెమెడీస్ ను మనం ఇంట్లోనే చాలా ఎఫెక్టివ్ గా తయారుచేసుకోవచ్చు . వీటి వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. మార్కెట్లో ఉండే వివిధ రకాల కెమికల్ ప్రొడక్ట్స్ వల్ల సైడ్ ఎఫెక్ట్స్ చాలా ఉన్నాయి. నీమ్ ఆయిల్ (వేపనూనె) మరియు నిమ్మరసం కాంబినేషన్ లో అనేక బ్యూటీ ప్రయోజనాలున్నాయన్న విషయం మీకు తెలుసా...? ఒక టీస్పూన్ వేపనూనె రెండు చెంచాల నిమ్మరసం మిక్స్ చేసి చర్మానికి లేపనంగా అప్లై చేయాలి. 15 నిముషాల తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రంగా కడిగేసుకోవాలి. ఈ నీమ్ ఫేషియల్ చిట్కాలను రెగ్యులర్ గా ఉపయోగిస్తుంటే..మీరు అతి కొద్ది రోజుల్లోనే మీ స్కిన్ లో పాజిటివ్ రిజల్ట్ ను గమనిస్తారు ..అవేంటో తెలుసుకోవాలంటే ఈ క్రింది స్లైడ్ క్లిక్ మనిపించాల్సిందే...1. మొటిమలను నివారిస్తుంది:నీమ్ ఆయిల్ మరియు నిమ్మరసం రెండు మిక్స్ చేయడం వల్ల వీటిలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు మొటిమలకు కారణమయ్యే బ్యాక్టీరియాను నివారిస్తుంది . దాంతో చర్మంలో మొటిమలు, మచ్చలు తగ్గుతాయి. 2. యాంటీ ఏజింగ్ ఎఫెక్ట్స్ కలిగి ఉంటాయి:వేపనూనె మరియు నిమ్మరసం రెండూ కాంబినేషన్ కు కొద్దిగా తేనె మిక్స్ చేయాలి. ఈ కాంబినేసన్ చర్మంలోని కొల్లాజెన్ ను నివారిస్తుంది . ఏజింగ్ లక్షణాలను తగ్గిస్తుంది. ముడుతలు, ఫైన్ లైన్స్ కనబడకుండా చేస్తుంది. 3.స్కిన్ టోన్ మార్చుతుంది:నీమ్ ఆయిల్ మరియు నిమ్మరసం కాంబినేషన్ ఒక బ్లీచింగ్ ఏజెంట్ గా పనిచేస్తుంది. ఇది చర్మం మీద గ్రేట్ గా పనిచేస్తుంది . దాంతో స్కిన్ టోన్ మెరుగుపడుతుంది . ఈ మిశ్రమం ఏజ్ స్పాట్ లక్షణాలను తగ్గిస్తుంది . స్కిన్ పిగ్మెంటేషన్ నివారించడంలో గ్రేట్ గా సహాయపడుతుంది. 4. దురద తగ్గిస్తుంది:వేపనూనె మరియు నిమ్మరసం రెండింటి మిశ్రమం యాంటీసెప్టిక్ గా పనిచేస్తుంది. ఇది మైనర్ బర్న్స్, రాషెస్ మరియు దురద వంటి లక్షణాలను నివారిస్తుంది. 5. నేచురల్ స్కిన్ టోనర్ గా పనిచేస్తుంది:నీమ్ అండ్ లెమన్ కాంబినేషన్ నేచురల్ స్కిన్ టోనర్ గా పనిచేస్తుంది. ఇది చర్మ రంధ్రాలను తగ్గించడానికి , స్కిన్ ఎలాసిటి పెంచడానికి సహాయపడుతుంది . దాంతో చర్మం చూడటానికి మరింత స్మూత్ గా బెటర్ గా కనబడుతుంది. 6. స్కిన్ క్లెన్సర్:ఈ రెండింటి మిశ్రమంలోని నేచురల్ సామర్థ్యం వల్ల చర్మ రంధ్రాలను తెరచుకొనేలా చేసి మలినాలను తగ్గిస్తుంది. మరియు చర్మ రంధ్రాలను మూసుకొనేలా చేస్తుంది. ఇది డీప్ గా చర్మ రంధ్రాలను శుభ్రం చేసి, స్కిన్ క్లియర్ గా , హెల్తీగా కనబడేలా చేస్తుంది. 7.స్కిన్ కండీషన్:ఈ రెండింటి కాంబినేషన్ నూనెతో వివిధ రకాల స్కిన్ ఇన్ఫెక్షన్స్ నివారిస్తుంది, క్రిములు కుట్టడాన్ని నివారిస్తుంది, రింగ్ వార్మ్స్ , అలర్జీలను, పులిపుర్లను నివారిస్తుంది.

# తలస్నానం చేసిన తర్వాత 8 చేయాల్సినవి, చేయకూడని పనులు!


జుట్టుకు తలస్నానం చేయడమనేది మన జీవితాల్లోనే, ఒక అనివార్యమైన అంశంగా చెప్పబడుతుంది. తలస్నానం వలన రిఫ్రెష్నెస్, తోడై పునరుత్తేజం కలుగుతుంది. మరియు మనం రెండవ ఆలోచన లేకుండా అనుసరించే హెయిర్ వాష్ రొటీన్ పనులు కొన్ని అదనంగా ఉంటాయి. వీటిలో కొన్ని అసంబద్ధమైనవి కూడా ఉన్నాయి.మనకు అనుభవ0లేని విషయమేమిట0టే, మన0 తరచుగా చేసే ఈ రొటీన్ పనులలో కొన్నిటి మూలంగా మన జుట్టు తీవ్రంగా దెబ్బతినే అవకాశాలు ఉన్నాయి. మన జుట్టు దుమ్ము బారిన పడుతూ ఉంటుంది. క్రమంగా జుట్టును శుభ్రంగా, ఆరోగ్యవంతంగా మరియు దృఢంగా ఉంచడానికి మనం జుట్టును తరచుగా శుభ్రం చేయడం జరుగుతుంటుంది. మరియు అందమైన జుట్టును నిర్వహించడానికి అనేక రకాల గృహ చిట్కాలను కూడా ప్రయత్నిస్తూ ఉంటాం. క్రమంగా కొన్ని సహజసిద్ధమైన ఉత్పత్తుల నుండి, మార్కెట్లో కొనుగోలు చేసే రసాయనిక ఉత్పత్తుల వరకు ఆధారపడుతాము.కానీ ఇవన్నీ ఎంతవరకు సురక్షితం? అంటే, సమాధానం కష్టం. అవునా ? కొన్ని ఉత్పత్తులలోని రసాయనాలు జుట్టు సమస్యలను తీసుకుని వస్తుంటాయి. అంతేకాకుండా, వాటితోపాటుగా మీరు చేసే చిన్న చిన్న పొరపాట్ల మూలంగా కూడా మీ జుట్టు డ్యామేజ్ అయితే, అది ఊహించడానికే కష్టతరంగా ఉంటుంది. అవునా ? అవి జరగకుండా నిరోధించడం కొరకు, ఈరోజు ఈ వ్యాసంలో, మీ తలస్నానం తరువాత, చేయదగిన మరియు చేయకూడని పనుల జాబితాను మేం సంకలనం చేశాం. మరిన్ని వివరాల కొరకు వ్యాసంలో ముందుకు సాగండి.తలస్నానం తర్వాత చేయదగిన పనులు :1. జుట్టు మీది అదనపు నీటిని శోషించుకోవడానికి టీషర్ట్ ఉపయోగించండి :టవల్ సంగతేమిటి, అని మీరు అడగొచ్చు?, కానీ ఫ్రెష్ గా ఉన్న జుట్టు అత్యంత సున్నితంగా ఉంటుంది, క్రమంగా టవల్ జుట్టును ఎక్కువ డ్యామేజ్ చేసే అవకాశం ఉంది. ఒక టవల్ ను జుట్టును డ్రై చేయడానికి వినియోగించడం మూలంగా, ఇది జుట్టు కుదుళ్ళకు హాని కలిగించవచ్చు. మరియు దీర్ఘకాలిక అలవాటు కారణంగా, ఇది పొడిబారిన మరియు పెళుసైన జుట్టుకు దారితీసే అవకాశం ఉంది. అంతేకాకుండా, ఇది జుట్టు విరిగిపోవడం లేదా చివరలు చిట్లడం వంటి అవకాశాలను కూడా పెంచుతుంది. క్రమంగా, జరిగిన నష్టాన్నిఅంచనా వేయడం కూడా కష్టంగా ఉండవచ్చు.వీటన్నిటినీ నివారించడం కొరకు, మీ జుట్టు నుండి అదనపు నీటిని తొలగించడానికి మరియు పొడిగా చేయడానికి ఒక పాత టీ-షర్టు వినియోగించడం ఉత్తమంగా సూచించబడుతుంది. ఒక టీ-షర్టు మీ జుట్టు మీద అత్యంత సున్నితంగా ఉంటుంది మరియు ఒక టవల్ చేసినట్లు, మీ జుట్టుకు నష్టం చేయదు. కావున, ఈసారి మీరు తలస్నానం చేసినప్పుడు, మీ టవల్ బదులుగా పాత టీషర్ట్ వినియోగించండి.2. మీ జుట్టుకు మంచి పుష్టికరమైన సీరమ్ అప్లై చేయండి :మీరు మీ జుట్టు నుండి అదనపు నీటిని తొలగించిన తర్వాత, మీరు చేయవలసిన తదుపరి విషయం, మీ జుట్టు మీద ఒక మంచి సీరమ్ అప్లై చేయడంగా ఉంటుంది. ముఖ్యంగా మీరు తలస్నానం చేసిన జుట్టు కొంచం చిక్కుపడుతుంది. కానీ, జుట్టుమీద నీటిని తొలగించిన తర్వాత, సీరమ్ అప్లై చేయడం మూలంగా అది మృదువుగా మారుతుంది. అంతేకాకుండా, మంచి నిగారింపును జోడిస్తుంది. ఒక హెయిర్ సీరమ్ కూడా మీ జుట్టును సులభంగా చిక్కుతీయడానికి సహాయపడుతుందని గుర్తుంచుకోండి. క్రమంగా జుట్టు నష్టానికి గురికాకుండా నిరోధించగలుగుతుంది.కాబట్టి, మీ జుట్టు దాదాపు డ్రై అయిన తర్వాత, మీ అరచేతి మీద కొద్ది పరిమాణంలో సీరమ్ తీసుకుని, మీ అరచేతులను రెండింటినీ కలిపి రుద్దండి. క్రమంగా మీ జుట్టు ముందు భాగం నుండి బ్రష్ చేయడం మొదలుపెట్టి, సున్నితంగా మిగిలిన వెంట్రుకల మీద కూడా మృదువుగా రాయాలి.కానీ, సీరమ్ ఎక్కువ ఉపయోగించకండి. ఎందుకంటే ఎక్కువగా సీరం వినియోగించడం మూలంగా, మీ జుట్టు జిడ్డుగా కనిపించేలా చేస్తుంది. హెయిర్ సీరం సూపర్ మార్కెట్లలో కూడా విరివిగా దొరుకుతుంది.!3. మీ జుట్టు ద్వారా వేళ్లను పోనిచ్చి, చిక్కును తొలగించండి :మీ తడి జుట్టును మీరు మామూలు దువ్వెనను ఉపయోగించి దువ్వుతున్నారా ? అయితే, ఈ పనిని మీరు తక్షణమే ఆపండి. ఇది మీ జుట్టుకు అత్యంత హానికరంగా చెప్పబడుతుంది. మీరు మీ వేళ్ళతో చెయ్యవలసిన పనిని, మీ దువ్వెన చేయకూడదు. కానీ మీ చేతి వేళ్లను మీ జుట్టు చిక్కును తొలగించడానికి, దువ్వడానికి వినియోగించండి. మనం ఇంతకు ముందు చెప్పుకున్నట్లు, అప్పుడే తలస్నానం చేసిన జుట్టు అత్యంత సున్నితమైనదిగా, మరియు విరిగిపోయే అవకాశం ఎక్కువగా ఉండేలా ఉంటుంది. అంతేకాకుండా జుట్టు నష్టానికి అనువుగా ఉంటుంది. కావున, అలా జరగకుండా ఉండాలంటే దువ్వెనను నివారించడం ఉత్తమం. పూర్తిగా జుట్టు ఆరిన తర్వాత, దువ్వెనతో దువ్వుకోవచ్చు.4. జుట్టును గాలికి ఆరనివ్వాలి :మీరు మీ జుట్టు చిక్కును తీసిన తర్వాత, కొద్దిసేపు గాలికి ఆరనివ్వండి. జుట్టు దానికదే గాలికి పొడిగా ఆరేలా ఉండాలి. ఇది, మీ జుట్టును ఆరబెట్టుకోవడానికి ఉత్తమమైన మార్గంగా సూచించబడుతుంది. అలా చేయడం మూలంగా, మీ జుట్టు పూర్తిగా డ్రై అయ్యే సమయానికి, తేమతో కూడుకుని, మృదువుగా మరియు తక్కువ చిక్కును కలిగి కనిపిస్తుంది.తలస్నానం తర్వాత చేయకూడని పనులు :1. జుట్టును గట్టిగా రుద్దకూడదు :తలస్నానం చేసిన తర్వాత మీ జుట్టును బాగా రుద్దడమనేది, బ్యాడ్ ఐడియా. ఇది మీ జుట్టుకు తీవ్రమైన దుష్ప్రభావాలను కలిగించగలదు. మీరు మీ జుట్టుకు తలస్నానం పూర్తి చేసిన తరువాత, మీ జుట్టులో అధికంగా ఉన్న నీటిని పిండి, తరువాత మీ టీషర్టును మృదువుగా జుట్టుకు చుట్టి ఉంచండి.




# సన్ బర్న్ చికిత్సకు 10 ఎఫెక్టివ్ అలోవెర రెమెడీస్



కలబంద అనేది గృహ వైద్యానికి సూచించదగిన ఒక అద్భుతమైన పదార్థంగా చెప్పబడుతుంది. అనేకరకాల చర్మ సమస్యలకు అద్భుతంగా పనిచేస్తుంది. కలబంద గుజ్జు ఒక వైవిధ్యమైన పదార్థం, ఇది మన చర్మానికి అనేక విధాలుగా ప్రయోజనం చేకూరుస్తోంది.మీ చర్మ సంరక్షణలో అలోవేరా చేసే ఉత్తమ ఉపయోగాలలో ఒకటి సన్ బర్న్ సమస్యకు చికిత్స చేయడం. సూర్యరశ్మికి మీ చర్మం ఎక్కువగా బహిర్గతమవడం మూలాన సన్ బర్న్ సమస్య తలెత్తుతుంది. సన్ బర్న్ అనేది అత్యంత బాధాకరమైన సమస్య, మరియు ఇది ముఖాన్ని ఎర్రగా మారుస్తూ, వాపుతో కూడుకుని చికాకును కలిగిస్తుంటుంది.సన్ బర్న్ చికిత్సకు రసాయనాలు జోడించని హోం రెమెడీస్ అన్ని విధాలుగా సురక్షితమైనవిగా చెప్పబడుతుంది. కలబంద గుజ్జును నేరుగా కానీ, లేదా ఏదేని ఇతర సహజ పదార్థాలతో కలిపి వినియోగించడం ద్వారా, సన్ బర్న్ తో కూడిన నొప్పి మరియు అసౌకర్యం నుండి ఉపశమనాన్ని పొందవచ్చునని సౌందర్య నిపుణుల సూచనగా ఉంటుంది. పైగా కలబంద ఎటువంటి చర్మతత్వానికైనా సరిపోయేలా, ఎటువంటి దుష్ప్రభావాలు లేనిదిగా ఉంటుంది. కావున ఎటువంటి సంకోచమూ లేకుండా ఎవరైనా అనుసరించవచ్చునని సూచించబడుతుంది.సన్ బర్న్ నుండి ఉపశమనానికి కలబందనే ఎందుకు ఉపయోగించాలి ?కలబంద గుజ్జు శోథ నిరోధక గుణాలను కలిగి ఉంటుంది. ఇది వాపు మరియు చికాకును కలిగించే చర్మానికి ఉపశమనాన్ని అందిస్తుంది. అంతేకాకుండా యాంటీ సెప్టిక్ మరియు అనాల్జెసిక్ గుణాలను కలిగి ఉండి, మీ చర్మాన్ని సమస్య నుండి దూరం చేస్తూ, నొప్పుల నుండి ఉపశమనం కలిగిస్తుంది. కలబంద గుజ్జు చర్మానికి లోతుగా తేమను అందించి, చర్మ స్థితిస్థాపకతను పెంచుతుంది. క్రమంగా స్కిన్ టోన్ మెరుగుపరుస్తుంది. పైగా దీనితో పాటు జతచేసే ఇతర పదార్థాలైన పసుపు, రోజ్ వాటర్, చందనం, పెరుగు, శెనగ పిండి వంటి పదార్థాలు కూడా కలబంద వలెనే ఎటువంటి దుష్ప్రభావాలు లేనివిగా ఉంటూ ఉత్తమ ప్రయోజనాలను అందివ్వగలవు.సన్ బర్న్ కు చికిత్స చేయడానికి కలబందను ఉపయోగించే ఉత్తమ మార్గాల గురించిన మరిన్ని వివరాలను ఇప్పుడు చూద్దాం.సన్ బర్న్ చికిత్సకు కలబందతో కూడిన రెమెడీస్ :1. కలబంద గుజ్జుతో మసాజ్ :కలబంద యొక్క ఉపశమన తత్వాలు, మరియు శీతలీకరణ ప్రభావం, మిమ్మల్ని సన్ బర్న్ అసౌకర్యం నుండి ఉపశమనాన్ని కలిగిస్తుంది.కావలసిన పదార్థాలు :? కలబంద గుజ్జు (అవసరమైనంత).ఉపయోగించు విధానం :? మీ వేలికొనలపై కొంత కలబంద గుజ్జును తీసుకోండి.? ప్రభావిత ప్రాంతం మీద సమపాళ్ళలో అప్లై చేసి, కొన్ని సెకన్ల పాటు మృదువుగా మర్దన చేయాలి.? తరువాత కాసేపు అలాగే గాలికి ఆరనివ్వండి.? ఈ సమయంలో ఆ కలబంద గుజ్జు చర్మంలోనికి శోషించుకోబడుతుంది.? కాసేపటి తరువాత, చల్లటి నీటిని ఉపయోగించి శుభ్రం చేయండి.? కమిలిన చర్మాన్ని మృదువుగా చేయడం కొరకు రోజులో పలుసార్లు ఈ రెమిడీని పునరావృతం చేయండి.2. కలబంద, పెరుగు మరియు శెనగపిండిశెనగపిండి చంర్మాన్ని శుభ్రపరుస్తుంది, పెరుగు చిరాకు నుండి ఉపశమనం కలిగించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. మరియు దీనిలో ఉండే లాక్టిక్ యాసిడ్ వృద్ధాప్య చాయలను తగ్గించడంలో సహాయం చేయగలదు.కావలసిన పదాంర్థాలు :? 2 టేబుల్ స్పూన్ల కలబం ద గుజ్జు.? 1 టేబుల్ స్పూన్ తాజా పెరుగు.? 2 టేబుల్ స్పూన్ల శెనగపిండి.ఉపయోగించు విధానం :? కలబంద గుజ్జును ఒక గిన్నెలోకి తీసుకోవాలి. దీనికి పెరుగు మరియు శెనగపిండిని జోడించి, మిశ్రమంలా తయారుచేయడానికి అన్నింటిని బాగా కలపండి.? ప్రభావిత ప్రాంతాన్ని శుభ్రంగా కడిగి, తడిని తొలగి ంచండి.?? 10 నుండి 15 నిమిషాల పాటు అలానే గాలికి ఆరనివ్వండి.? చల్లటి నీటిని ఉపయోగించి దానిని శుభ్రం చేయండి.? ఆశించిన ఫలితాల కోసం రోజుకొకసారి ఈ పద్దతిని పునరావృతం చేయండి.3. కలబంద మరియు గుడ్డు :గుడ్డులో ఉండే ల్యూటెన్లు, హానికరమైన UV కిరణాల మూలంగా కలిగే వాపును తగ్గించడంలో సహాయం చేస్తాయి. తద్వారా సన్ బర్న్ మూలంగా కమిలిన చర్మానికి ఉపశమనం అందిస్తుంది.కావలసిన పదార్థాలు : 1 టేబుల్ స్పూన్ కలబంద గుజ్జు.? 1 గుడ్డు తెల్లసొన.ఉపయోగించు విధానం :? ఒక గిన్నెలో గుడ్డుసొన తీసుకుని, దానిని బాగా కలపండి.? దానిలోనికి కలబంద గుజ్జును చేర్చుకుని మిశ్రమంగా చేయండి.? ప్రభావిత ప్రాంతంపై నాద ఈ మిశ్రమాన్ని నలుదిక్కులా విస్తరించునట్లు అప్లై చేయండి.





# శ్రీకాంత్ 'ఆచార్య'.. ఆ కథేంటి? '



' ఆచార్య' అనగానే చిరంజీవి, రామ్ చరణ్ కాంబినేషన్ లో వచ్చిన డిజాస్టర్ మూవీనే గుర్తుకు వస్తుంది. కొరటాల శివ డైరెక్ట్ చేసిన ఈ యాక్షన్ డ్రామా భారీ అంచనాల నడుమ 2022లో విడుదలై ఘోరమైన విమర్శలను మూటగట్టుకుంది. బడ్జెట్ లో కనీసం నగం వసూళ్లను కూడా రాబట్టలేకపోయింది. ఈ మెగా ఆచార్య గురించి పక్కన పెడితే.. గతంలో శ్రీకాంత్ హీరోగా ఒక ' ఆచార్య' పట్టాలెక్కిందన్న విషయం మీకు తెలుసా? 2013లో జరిగిన సంగతిది.. రక్ష సినిమా ఫేమ్ వంశీకృష్ణ ఆకెళ్ల దర్శకత్వంలో శ్రీకాంత్ హీరోగా ఆచార్య పేరుతో ఓ సినిమా ప్రకటించబడింది. లేపాక్షి బ్యానర్ పై గురురాజ్ ఈ సినిమాను నిర్మించేందుకు ముందుకు వచ్చారు. సినిమాను అనౌన్స్ చేయడమే కాదు.. ఓపెనింగ్ కార్యక్రమాన్ని కూడా ఘనంగా నిర్వహించారు. లాంఛింగ్ ఈవెంట్ లో శ్రీకాంత్ పై క్లాప్ కొట్టారు సునీల్. హైదరాబాద్ లోనే ఆచార్య సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. లవ్ స్టోరీ నేపథ్యంలో ఈ సినిమాను తెరకెక్కించాలని ప్లాన్ చేశారు. అందుకు తగ్గట్లే ' వార్నింగ్: లవ్ ఈజ్ ఇంజూరియస్ టు యూత్' అనే ఇంట్రెస్టింగ్ ట్యాగ్ లైన్ ను సినిమాకు పెట్టారు. అయితే ఏమైందో ఏమో గానీ.. ఫస్ట్ షెడ్యూల్ ముగిశాక ఆచార్య ఆగిపోయింది. ఆ తర్వాత ఎవరూ ఈ మూవీని రిస్టార్ట్ చేసే ప్రయత్నం చేయలేదు సరికదా దాని వొంక కూడా చూడలేదు. ఆర్థిక ఇబ్బందుల వల్లనో లేక మరే ఇతర కారణం వల్లనో శ్రీకాంత్ ఆచార్య ఆరంభంలోని అటకెక్కింది.కాగా, హీరోగా ఫేడౌట్ అయ్యాక శ్రీకాంత్ సహాయక నటుడిగా మారిన సంగతి తెలిసిందే. సౌత్ భాషా చిత్రాల్లో బలమైన క్యారెక్టర్ రోల్స్ పోషించడమే కాకుండా అవకాశం వచ్చినప్పుడల్లా ప్రతినాయకుడిగానూ శ్రీకాంత్ అలరిస్తున్నారు. మరోవైపు ట్రెండ్ ను ఫాలో అవుతూ వెబ్ సిరీస్‌లలో కూడా యాక్ట్ చేస్తున్నారు. ఈ ఏడాది తెలుగులో ' గేమ్ ఛేంజర్', ' అర్జున్ సన్ ఆఫ్ వైజయంతి' వంటి చిత్రాల్లో శ్రీకాంత్ కనిపించారు.

# బేబమ్మ తెలుగు ప్రేమ.. సక్సెస్ కోసం పాట్లు..!


ఉప్పెన సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన భామ కృతి శెట్టి. ఆ సినిమాలో బేబమ్మ గా అమ్మడు సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. సినిమా రిలీజై సెన్సేషనల్ హిట్ కాగా కృతి ఎక్కడ కనిపించినా సరే బేబమ్మ అనే పిలిచారు. ఉప్పెన క్రేజ్ తో వరుస ఛాన్స్ లు రావడం వాటిలో హిట్లు ఫ్లాపులు పడటం జరిగింది. ఐతే అరడజను సినిమాలు చేశాక కృతి చేసిన సినిమాల్లో సక్సెస్ ల కన్నా ఫెయిల్యూర్స్ ఎక్కువ ఉన్నాయి. అందుకే అమ్మడికి కెరీర్ విషయంలో టెన్షన్ పట్టుకుంది. తెలుగులో లాస్ట్ ఇయర్ చివరగా శర్వానంద్ తో మనమే సినిమా చేసింది కృతి శెట్టి. ఆ సినిమా కూడా ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. అందుకే మరో ఛాన్స్ అందుకోలేదు. ఈ గ్యాప్ లో తమిళ్ లో రెండు సినిమాల ఆఫర్ అందుకుంది కృతి శెట్టి. జినీ, ఎల్.ఐ.కె సినిమాల్లో నటిస్తున్న కృతి ఆ ప్రాజెక్ట్ ల మీద చాలా హోప్స్ పెట్టుకుంది. తెలుగులో మరో ఛాన్స్ కోసం ఎదురుచూస్తున్న కృతి శెట్టి ఆ అవకాశం వచ్చే లోగా తెలుగు మీద ప్రేమ చూపించాలని ఫిక్స్ అయ్యింది. అందుకే తెలుగు లెర్నింగ్ నేర్చుకుంటుంది కృతి శెట్టి. ఈమధ్య హీరోయిన్స్ అంతా కూడా తమ డబ్బింగ్ తామే చెప్పుకుంటున్నారు. తెలుగు భాష మీద పట్టు ఉంటే కచ్చితంగా అది ఇంకాస్త ఈజీ అవుతుంది. అందుకే కృతి శెట్టి కూడా తెలుగు భాష నేర్చుకుంటుందట. సొంత డబ్బింగ్ లో చిన్న చిన్న పొరపాట్లు కూడా చేయకుండా ఉండేందుకు ఇంకా చెప్పే డైలాగ్ యొక్క ఫీలింగ్ ని అర్థం చేసుకునేందుకు ఇది ఉ



పయోగపడుతుంది. అంతేకాదు అసలు తెలుగు వచ్చి నటిస్తే యాక్టింగ్ కి కూడా ఎంతో హెల్ప్ అవుతుంది. బేబమ్మ వేసిన ఈ స్టెప్ ఆమె కెరీర్ కి నిజంగానే ప్లస్ అయ్యే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. కృతి శెట్టి కి మరో సూపర్ హిట్ పడితే కానీ ఆమె మళ్లీ తిరిగి ఫాంలోకి వచ్చే ఛాన్స్ కనిపించట్లేదు. హిట్టు కాదు కనీసం ఒక సినిమా ఆఫర్ కూడా ఆమెకు రావట్లేదని టాక్. తెలుగులో అవకాశాలు రాకపోయినా వెయిట్ చేసినా మంచి ఆఫర్ కొట్టేయాలని ఫిక్స్ అయ్యింది అమ్మడు. మరి బేబమ్మ ఈ ప్రయత్నాలు ఎంతవరకు సక్సెస్ అవుతాయన్నది చూడాలి.

# నిధి కోసం ఫ్యాన్స్ వెయిటింగ్..!

అందానికి అందం ఉండి ఆల్రెడీ ఆడియన్స్ మనసు గెలిచినా కూడా కెరీర్ విషయంలో నిధి అగర్వాల్ వెనుకబడి ఉంది. ఇస్మార్ట్ శంకర్ సినిమాతో సూపర్ క్రేజ్ తెచ్చుకున్న ఈ భామ అంతకుముందు మిస్టర్ మజ్ను, సవ్యసాచి చేసినా రాని పాపులారిటీ ఒక్క ఇస్మార్ట్ శంకర్ తో తెచ్చుకుంది. ఇక ఇస్మార్ట్ శంకర్ తర్వాత కూడా కెరీర్ ఒక రేంజ్ లో దూసుకెళ్తుందని అనుకోగా ఆశించిన స్థాయిలో వెళ్లలేదు. ముఖ్యంగా అమ్మడు తీసుకుంటున్న గ్యాప్ ఆడియన్స్ నుంచి ఆమెను దూరం చేస్తుంది. ఇస్మార్ట్ శంకర్ తర్వాత 2022 లో అంటే 3 ఏళ్లు గ్యాప్ తీసుకుని గల్లా అశోక్ తో హీరో సినిమా చేసింది నిధి అగర్వాల్. ఆ గ్యాప్ లో తమిళ్ లో ఈశ్వరన్, భూమి సినిమాలు చేసింది. కోలీవుడ్ లో ఈశ్వరన్ హిట్ అందుకోగా అమ్మడి కోసం అక్కడ గుడి కూడా కట్టే రేంజ్ కి వెళ్లింది. అంతేకాదు నిధి కి అక్కడ అభిమాన సంఘాలు ఏర్పడి ఆమె పుట్టినరోజు మంచి కార్యక్రమాలు చేస్తున్నారు. తెలుగు విషయానికి వస్తే మళ్లీ 3 ఏళ్ల తర్వాత హరి హర వీరమల్లు, రాజా సాబ్ సినిమాలతో వస్తుంది నిధి అగర్వాల్. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో వీరమల్లు సినిమా గత 4 ఏళ్లుగా జరుగుతూనే ఉంది. ఐతే ఈమధ్యనే ఆ సినిమా మొదటి భాగానికి సంబంధించిన అన్ని పనులు పూర్తి చేశారట. జూన్ రెండో వారం రిలీజ్ ఉంటుందని టాక్. ఈ సినిమాలో నిధి హీరోయిన్ గా నటిస్తుంది. పవర్ స్టార్ సినిమాలో ఛాన్స్ అంటే అది మాములు విషయం కాదు.



మరోపక్క రాజా సాబ్ లో కూడా నిధి సర్ ప్రైజ్ చేస్తుంది. ఆఫ్టర్ గ్యాప్ నిధి ఈ రెండు సినిమాలతో మళ్లీ తన ఫ్యాన్స్ ని మెస్మరైజ్ చేయాలని చూస్తుంది. నిధి ఫ్యాన్స్ కూడా అందుకే వెయిట్ చేస్తూ ఉన్నారు. రాబోతున్న రెండు సినిమాల్లో నిధి ఖాతాలో ఏ ఒక్కటి హిట్ పడినా టాలీవుడ్ లో అమ్మడు మళ్లీ బిజీ అయ్యే ఛాన్స్ ఉంటుంది. తెలుగులో ప్రస్తుతం పాన్ ఇండియా సినిమాల హంగామా నడుస్తుండగా నిధి కూడా అలాంటి ఒక ఛాన్స్ కోసం ఎదురుచూస్తున్నట్టు తెలుస్తుంది. స్టార్ మెటీరియల్ అయిన నిధి ఇలా సైలెంట్ అవ్వడం ఆమె ఫ్యాన్స్ కి నచ్చట్లేదు. అందుకే అమ్మడు కెరీర్ లో దూకుడు చూపిస్తే ఆమెకు సపోర్ట్ గా ఉండాలని చూస్తున్నారు.

# నటిగా ఫెయిలతే త్రిష సైకాలజిస్ట్!

అందాల త్రిష సెకెండ్ ఇన్నింగ్స్ లోనూ దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. వరసగా సీనియర్ హీరోలతో ఛాన్సులందుకుంటూ బిజీగా ఉంది. ఇప్పటికే చిత్రీకరణ పూర్తైన సినిమాలు కొన్ని అయితే కమిట్ అయిన చిత్రాలు మరికొన్ని. ఇవన్నీ సక్సెస్ అయితే త్రిష కెరీర్ కి ఇంకొన్నాళ్లు తిరుగుడదు. వయసుతో సంబంధం లేకుండా కొత్త అవకాశాలు అందుకోల్గుతుంది. నటిగా ఇప్పటికే చాలా సినిమాలు చేసింది. ఇండస్ట్రీలో సుదీర్ఘ అనుభవం సంపాదించింది. త్రిషకు తీరని డ్రీమ్ రోల్స్ ఏవైనా ఉన్నాయా? అంటే ప్రిన్సెస్ తరహా పాత్రలు ఒక్కటే మిగిలి ఉన్నాయి. అలాగే లేడీ ఓరియేంటెడ్ నాయికగానూ ప్రూవ్ చేసుకోలేకపోయింది మినహా దాదాపు అన్ని రకాల పాత్రలు పోషించింది. ఇదంతా ఒకే ఒకవేళ త్రిష నటి అవ్వక పోయి ఉంటే? ఇంకే రంగంలో ఉండేది? అన్న ప్రశ్న ఆమె ముందుకెళ్లింది. దీనికి అమ్మడు ఏమని బధులిచ్చిందో తెలుసా? మంచి సైకాలజిస్ట్ ను అయ్యేదాన్ని అని తెలిపింది. నటనకంటే ముందే సైకాలజిస్ట్ అవ్వాలనుకుందిట. ఆ రకమైన చదువులు పూర్తి చేసిందిట. అదే సమ యంలో అందాల పోటీల్లో కూడా పాల్గొనడంతో అక్కడ సక్సెస్ అవ్వడంతో యాడ్స్ లో నటించే ఛాన్సులు రావడం... అదే సమయంలో సినిమాకి అవకాశం రావడంతో జీవితం కొత్త టర్నింగ్ తీసుకుందని తెలి పింది. త్రిష 'నీ మనసు నాకు తెలుసు' అనే తెలుగు చిత్రంతోనే ఇక్కడ కెరీర్ ప్రారంభించింది. అటుపై 'వర్షం', 'నువ్వొస్తానంటే నేనొద్దంటానా', 'అతడు', 'పౌర్ణమి', 'స్టాలిన్' లాంటి వరుస విజయవంతమైన చిత్రాల్లో నటించి స్టార్ హీరోయిన్ గా ఎదిగింది. రెండు దశాబ్ధాలకు పైగా తెలుగులో కెరీర్ కొనసాగించింది. ఇప్పటికీ నవతరం భామల నుంచి పోటీని ఎదుర్కొంటూ సినిమాలు చేస్తుంది.





# నా పిల్లలు ప్రేమను 'సంపాదించుకోవాలి' అనుకోకూడదు: ఇలియానా

టాలీవుడ్ లో అగ్ర కథానాయికగా ఓ వెలుగు వెలిగిన ఇలియానా బాలీవుడ్ డ్రీమ్స్ తో ముంబైకి వెళ్లిపోయిన సంగతి తెలిసిందే. కానీ అక్కడ ఆశించిన స్థాయికి చేరుకోవడంలో విఫలమైంది. దానికి కారణాలు ఏవైనా కానీ, గోవా బ్యూటీ ఇటీవల సినిమాలను తగ్గించుకుని, పూర్తిగా వ్యక్తిగత జీవితంపై దృష్టి సారించింది. ఇలియానా ఈ ఏడాది ఫిబ్రవరిలో రెండో గర్భధారణకు సంబంధించి అధికారికంగా ప్రకటించింది. త్వరలోనే రెండో బిడ్డకు జన్మనివ్వబోతున్నానని తెలిపింది. ఇలాంటి సమయంలో తల్లిదండ్రులు పిల్లల్ని ఎలా పెంచాలి? అనే అంశంపై ఇలియానా మాట్లాడింది. సోషల్ మీడియాలో ఒక అభిమాని ఇలియానాను ఇలా ప్రశ్నించారు. పిల్లలు దయలేని క్రూరుల్లా దుష్టుల్లా స్వార్థపూరితంగా పెరగకూడదంటే తల్లిగా ఏం చేయాలి? నిజమైన ప్రేమ అంటే ఏమిటి? అని అడిగారు. ఈ ప్రశ్నకు స్పందించిన ఇలియానా.. పిల్లల్ని ప్రేమ "సంపాదించుకోవాలి" అనే విధంగా పెంచను! అని సమాధానమిచ్చింది. నేను అనుభవించిన అత్యంత చెత్త అనుభూతి అది! అని కూడా ఇలియానా వ్యాఖ్యానించింది. ప్రేమ స్వతహాగా ఉండాలి. అది సంపాదించుకుంటే వచ్చేది కాదు! గౌరవం ఆనందంలా ప్రేమ కూడా సహజంగా వచ్చేది! అని ఇలియానా వివరించింది. నా పిల్లలు నా ప్రేమను "సంపాదించుకోవాలి" అని ఎప్పుడూ భావించకూడదని కోరుకుంటున్నాను. అది నేను అనుభవించిన అత్యంత చెత్త అనుభూతి. 'ప్రేమ సరిపోలేదు' అనే భావన అస్సలు వారికి రాకూడదు. నేను సంతోషంగా, ఆరోగ్యంగా జీవించే దయగల పిల్లలను పెంచాలనుకుంటున్నాను. అందరు తల్లిదండ్రులు అలానే భావిస్తారని నేను అనుకుంటున్నాను. పిల్లలు ఎంతగా ప్రేమించబడుతున్నారో తెలుసుకోవడానికి నేను నా వంతు కృషి చేస్తాను.. అని ఇలియానా అంది. సహజసిద్ధమైన తల్లి ప్రేమ, ఎమోషన్స్ ని తాను ఇష్టపడతానని ఇలియానా చెప్పకనే చెప్పింది. అయితే ప్రేమను "సంపాదించుకోవాలి" అనేది చెత్త అనుభవం అని ఇలియానా వ్యాఖ్యానించడానికి కారణాలను అభిమానులు ఊహిస్తున్నారు. ఇలియానా స్పందన చూశాక.. ఫోటోగ్రాఫర్ ఆండ్రూ నీబోన్ ప్రేమ పేరుతో మోసం చేసిన విషయాన్ని ఇలియానా ఇంకా మర్చిపోలేదని కొందరు అభిమానులు గుర్తు చేస్తున్నారు.ఇలియానా 2021లో విదేశీ ప్రియుడు మైఖేల్ ని పెళ్లాడిన సంగతి తెలిసిందే. కానీ ఈ జంట ప్రేమాయణాన్ని చాలా కాలం రహస్యంగా దాచి ఉంచింది. వీరికి కోవా ఫోనిక్స్ డోలన్ అనే కుమారుడు ఉన్నాడు. ఇటీవల రెండో బిడ్డకు జన్మనివ్వబోతున్నానని ప్రకటించిన ఇలియానా పూర్తిగా వ్యక్తిగత జీవితంపైనే దృష్టి సారించింది. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. ఇలియానా చివరిసారిగా శిర్షా గుహ ఠాకుర్ దర్శకత్వం వహించిన రొమాంటిక్ కామెడీ 'దో ఔర్ దో ప్యార్'లో కనిపించింది. ఈ చిత్రంలో విద్యాబాలన్, ప్రతీక్ గాంధీ తదితరులు నటించారు.



విజయ సారథి
శనివారం 10-05-2025

# అత్యవసర సేవలు బిడిఎస్ డాక్టర్ చేతిలో!

## ఇల్లందులో ప్రజల ప్రాణాలతో నిర్లక్ష్యపు ఆట



ఇల్లందు(విజయ సారథి):భద్రాద్రి కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి అంటే ప్రజలకు రక్షణ కవచం లాంటి విశ్వాసం. కానీ ఇల్లందులో ఆ విశ్వాసం తునకలైపోతోంది. అత్యవసర సేవల పేరుతో బిడిఎస్ డాక్టర్‌ను బాధ్యతలో ఉంచుతూ, ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టడం అక్కడి ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది.డెంటల్ డాక్టర్‌కు దంత సంబంధిత చికిత్సలకే అనుభవం ఉండాలి. కానీ ఇక్కడ గర్భవతి మహిళల డెలివరీలు, హృదయ సంబంధిత అత్యవసరాలు, ప్రమాదాల కేసులు ఇలా అన్ని అత్యవసర బాధ్యతలూ ఆయనపైనే పెట్టడం వైద్య నియమాలకు విరుద్ధం మాత్రమే కాదు ? తీవ్ర నిర్లక్ష్యం కూడా.ప్రతి నిమిషం ప్రాణాలకు విలువైన సమయంలో, తగిన నిపుణుల లేకపోవడం వల్ల చికిత్సల పేరుతో ప్రయోగం కొనసాగుతోందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ప్రజలు తమ ప్రాణాలను ఒక నిర్థిష్ట వైద్య నైపుణ్యం లేని డాక్టర్ చేతిలో పెట్టాల్సిన పరిస్థితి ఇది.ఇప్పటికైనా అధికారులు స్పందించి స్పెషలిస్ట్ వైద్యుల నియామకం, అత్యవసర సేవల పటిష్ట సమన్వయం చేపట్టాలి. లేదంటే ఈ నిర్లక్ష్యం “అపరిష్కార వైద్య హత్యలు” అన్న ఆరోపణలవైపు దారి తీసే ప్రమాదం ఉంది.ప్రభుత్వం చర్య తీసుకోవాలి ? నిబంధనలు పాటించాలి ? ప్రజల ప్రాణాలను కాపాడే వైద్య వ్యవస్థను తిరిగి స్థాపించాలి.ఇది ఇల్లందు ప్రజల మూగ అరుపు ? ఇప్పుడు స్పందించకపోతే, రేపు ఇది ప్రభుత్వాన్ని చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉంది.

# కాట్రావులపల్లి లో ఆపరేషన్ సింధూర్ కి మదత్తు గా ఎన్నారై కల్లెపల్లి రాజేష్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

## ర్యాలీ లో పాల్గొన్న జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, తుమ్మలపల్లి రమేష్




జగ్గంపేట(విజయ సారథి):జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామం లో ఎన్నారై కళ్లేపల్లి రాజేష్ కుటుంబం ఆధ్వర్యం లో ఆపరేషన్ సింధూర్ కి మద్దతుగా బారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కి మద్దతుగా కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్, జగ్గంపేట నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. పహాల్గం ఉగ్రదాడి 26 మంది ప్రాణాలు కోల్పోవడం తో భారత త్రివిధ దళాలు పాకిస్తాన్ ఉగ్రస్థావరాలు ల పై ఆపరేషన్ సింధూర్ పేరుతో దాడి చేసి ఉగ్రవాదులను మట్టుపెట్టింది.. ఈ ఆపరేషన్ సింధూర్ కి నిర్ణయం తీసుకున్న భారత ప్రభుత్వానికి, భారత రక్షణ వ్యవస్థ కి మద్దతు తెలుపుతూ భారీ భారత జెండా తో భారత్ మాతాకీ జై అంటూ ర్యాలీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పహాల్గం లో పాకిస్తాన్ ఉగ్రవాదుల దుశ్చర్యలకు ప్రాణాలు కోల్పోయిన భారత పౌరులకు నివాళులు అర్పిస్తూ, ఆపరేషన్ సింధూర్ కి మద్దతుగా కళ్లేపల్లి రాజేష్ కూటమి నాయకులతో ర్యాలీ నిర్వహించామని ఉగ్రవాదాన్ని తరిమి కొట్టడానికి భారత ప్రభుత్వం ఏ నిర్ణయం తేసుకున్న భారత ప్రజల మద్దత్తు ఉంటుందని తెలియచేసారు. ఈ కార్యక్రమానికి కళ్లేపల్లి రాజేష్ కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు, కాట్రావులపల్లి ప్రజలు భారీగా హాజరయ్యారు.

# మంత్రాలయం ఇంచార్జ్ కార్యాలయంలో ప్రజా వేదిక ఏర్పాటు

## నియోజకవర్గం లో ప్రత్యేక ఉర్దూ స్కూల్లో ఏర్పాటు చేయాలి అని ఇంచార్జ్ కి వినతుల ద్వారా కోరిన మైనార్టీలు

మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయం నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కార్యాలయంలో మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి ప్రజల సమస్యలపై ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించారు. ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమానికి నాలుగు మండలల నుండి వందలమంది వచ్చారు.ఆధార్,భూ సమస్యలు గృహ సమస్యలు మరియు అనారోగ్య సమస్యలపై వినతులు అందజేశారు.అలాగే ముస్లింలు మైనారిటీ విద్యార్థులకు మంత్రాలయం నియోజకవర్గం లో ఉర్దూ స్కూల్ ని ఏర్పాటు చేయాలని ముస్లిం మైనారిటీ సోదరులు వినతి పత్రం అందజేశారు. వినతులు ఇచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అంటూ జిల్లా అధికారులకు, నియోజకవర్గ అధికారులకు మరియు మండల, గ్రామ స్థాయి అన్ని శాఖల అధికారులకు వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలని టిడిపి ఇంచార్జ్ శ్రీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి అధికారులకు ఈ కార్యక్రమంలో ఫోన్ ద్వారా సూచించారు. ఈ కార్యక్రమానికి వినతులు ఇవ్వడానికి 4 మండలాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు వచ్చారు



# వైజాగ్-చెన్నై ఇండస్ట్రియల్ ఇండస్ట్రియల్ కారిడార్ భూ సేకరణ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

తిరుపతి(విజయ సారథి):వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని భూసేకరణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి వర్చువల్ విధానంలో సబ్ కలెక్టర్ రాఘువేంద్ర మీనా, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్డీఓలు , భాను ప్రకాష్ రెడ్డి,కిరణ్మయి సంబంధిత మండలాల తాహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. స్థానిక కలెక్టర్ లోని సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ , సంబంధిత అధికారులతో కలిసి వైజాగ్ చెన్నైఇండస్ట్రియల్ కారిడార్, ఏపీఐఐసీ అభివృద్ధి పనులలో భాగమైన పలు ఇండస్ట్రియల్ కారిడార్ కు సంబంధించిన భూసేకరణ,సి బి ఐ సి, వి సి. ఐ సి, భూములు, ఏ డి బి రోడ్లు తదితర పనులు,వాటర్ పైపు లైన్లు, రోడ్లు తదితర అంశాలపై విసిఐసి, రెవెన్యూ, ఏపీఐఐసీ , ఆర్ అండ్ బి శాఖల వారితో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్కు అభివృద్ధి పనులకు సంబంధించిన సంబంధించి నాయుడుపేట, మేనకూరు మండలాలకు సంబంధించిన గ్రామాలలో భూ సేకరణ పెండింగ్, రోడ్లు పెండింగ్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, నెల్లూరు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ శివకుమార్, ఆర్ అండ్ బి ఎస్ ఈ మధుసూదన్ రావు, సంబంధిత మండలాల తాసిల్దారు , తదితరులు పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాల నియంత్రణపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించండి

## మత్తు పదార్థాల నియంత్రణకు చర్యలు చేపట్టండి


## జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

నంద్యాల(విజయ సారథి):భారత ప్రభుత్వం మాదకద్రవ్యాల నియంత్రణకు నషా ముక్త్ భారత్ అభియాన్ అనే కార్యక్రమం ప్రవేశపెట్టిందని ఈ మేరకు మాదకద్రవ్యాలకు యువత, విద్యార్థులు బానిస కాకుండా సంపూర్ణ అవగాహన కల్పించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నషా ముక్త్ భారత్ అభియాన్ వార్షిక కార్యాచరణ ప్రణాళిక 2024-25 పై సమావేశం నిర్వహించారు. సమావేశంలో విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు రయిజ్ ఫాతిమా, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ రవికుమార్, డిఈఓ జనార్ధన్ రెడ్డి, డిఐఓ సునీత, ఐసిడిఎస్ పిడి లీలావతి, జువైనల్ హోం సూపరింటెండెంట్ హుస్సేన్ భాష తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ దేశంలో మత్తు పదార్థాల నివారణకు భారత ప్రభుత్వం నషా ముక్త్ భారత్ అభియాన్ అనే కార్యక్రమాన్ని 2020లో ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ మేరకు మాదకద్రవ్యాల నివారణకు సంబంధిత అధికారుల నుండి నివేదికలు సేకరించి పకడ్బందీ ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలన్నారు. అదే విధంగా పాఠశాల, కళాశాలలు, విద్యాసంస్థల్లో మాదకద్రవ్యాల వ్యసనాలకు బానిసైతే కలిగే దుష్ప్రభావాలపై వీడియోలు ప్రదర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జన సమూహ ముఖ్య కూడలి ప్రాంతాలలో హోర్డింగులు ఏర్పాటుతో పాటు, వాల్ పోస్టర్లు ప్రదర్శించాలన్నారు. కళాజాత బృందాల ద్వారా మత్తు పదార్థాల నియంత్రణకు అవగాహన కల్పించాలన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణ కరపత్రాలు కళాశాలలోని ఆడిటోరియం, క్యాంటీన్, లైబ్రరీలలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛంద సంస్థలు, స్వయం సహాయక బృందాలను భాగస్వామ్యం చేసి మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కల్పించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. మాదకద్రవ్యాల నివారణ కోసం జూన్ 1వ తేది నుండి జూన్ 26వ తేది వరకు సంబంధిత అధికారులు బృందాలుగా వెళ్లి నిర్దేశించిన కార్యక్రమాలను చేపట్టి అవగాహన తీసుకురావాలన్నారు. మత్తు పదార్థాల నియంత్రణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకుగాను వ్యాసరచన పోటీలు, వక్తృత్వ పోటీలను నిర్వహించాలని డీఈఓ ను కలెక్టర్ ఆదేశించారు. బలహీన వర్గాల కాలనీల్లో తల్లిదండ్రులు మద్యం సేవిస్తే పిల్లలపై కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలన్నారు. ఏ మత్తు పదార్థం సేవిస్తే ఎలాంటి దుష్ప్రభావాలు, అనారోగ్యాలు కలుగుతాయో అన్న అంశాలపై అవగాహన తీసుకురావాలన్నారు.అనంతరం నషా ముక్త్ భారత్ అభియాన్ వార్షిక కార్యాచరణ ప్రణాళిక 2024-25లో చేర్చాల్సిన అంశాలపై డిఈఓ, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్, ఐసిడిఎస్ పిడి, జువైనల్ హోం సూపరింటెండెంట్, డిఆర్డిఏ కోఆర్డినేటర్, డిఐఓ, మెప్మా, వైద్య సిబ్బంది జిల్లా కలెక్టర్ కు వివరించారు.



# గ్రామ దేవత మంచాలమ్మ కు విశేష పూజలు

## అమ్మ వారికి బంగారు హారాలతో విశేష అలంకరణ



మంత్రాలయం(విజయ సారథి):తుంగభద్ర నది తీరాన వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం గ్రామ దేవత మంచాలమ్మ కు శుక్రవారం పురస్కరించుకొని అమ్మ వారికి ప్రత్యేక విశిష్టమైన వారం కావడంతో అమ్మ వారి అర్చకులు నరేంద్ర స్వామి మంచాలమ్మకు వేకువ జామున నుండే విశేష పూజలు నిర్వహించారు. అందులో భాగంగా పసుపు, కుంకుమ తో అభిషేకం చేపట్టారు.అనంతరం విశేష క్షీరాభిషేకం నిర్వహించారు.అమ్మ వారికి విశేష పుష్పాలతో, సువర్ణ హారాలతో ఆకర్షణీయంగా చూడముచ్చటగా అలంకరించారు.అనంతరం శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామిజీ శ్రీ మన్ మూలరామ పూజ కార్యక్రమం పూర్తి చేసుకోని నేరుగా అమ్మవారి గర్భాలయం కు చేరుకొని విశేష పుష్పాలను అమ్మవారికి సమర్పించారు.అనంతరం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామిజీ విశేష మహా మంగళ హారతులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం అధికారులు, వరధేంద్ర స్వామి,నరేంద్ర స్వామి,అమ్మవారి ఆలయ అధికారి కౌతాలప్ప స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదాన్ని సహించేది లేదు

## భారత్, పాక్‌లు సంయమనంతో సాగాలి: చైనా

న్యూఢిల్లీ,మే9:భారత్-పాకిస్థాన్‌ల మధ్య జరుగుతున్న సైనిక ఘర్షణపై చైనా స్పందించింది. చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి లిన్ జియాన్ మాట్లాడుతూ.. భారత్-పాక్ మధ్య నెలకొన్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా చైనా వ్యతిరేకిస్తుందని తెలిపారు. పొరుగు దేశాలైన భారత్-పాక్ అంతర్జాతీయ చట్టాలను పాటిస్తూ.. శాంతి, స్థిరత్వం కోసం కృషి చేయాలని కోరారు. పరిస్థితిని మరింత క్లిష్టతరం చేసే చర్యలకు పాల్పడకుండా సంయమనం పాటించాలని సూచించారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించడానికి అంతర్జాతీయ సహకారం తీసుకోవాలన్నారు.

# భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు

## ఐపిఎల్‌ను నిరవధికంగా వాయిదా వేసిన బిసిసిఐ

న్యూఢిల్లీ,మే9:ఇండియన్ ప్రీమియర్ లీగ్-2025 సీజన్‌ను బీసీసీఐ నిరవధికంగా వాయిదా వేసింది ఇండో-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకుంది. భారత్-పాకిస్థాన్ యుద్ధం అంతకంతకూ ముదురుతుండటంతో ఐపీఎల్-2025ను కొనసాగిస్తారా.. లేదా.. అనే అనుమానాలు నెలకొన్నాయి. భద్రతా కారణాల రీత్యా నిన్న ఢిల్లీ క్యాపిటల్స్-పంజాబ్ కింగ్స్ మధ్య ధర్మశాలలో జరగాల్సిన మ్యాచ్‌ను బీసీసీఐ రద్దు చేసింది. దీంతో పూర్తి సీజన్‌ను నిలిపివేస్తారా అనే అనుమానాలు మొదలయ్యాయి. అందుకు తగ్గట్లే శుక్రవారం మీటింగ్ తర్వాత ఐపీఎల్-2025ను నిరవధికంగా వాయిదా వేసింది. మిగతా మ్యాచులు జరుగుతాయా.. లేదా అనేది స్పష్టత ఇవ్వలేదు. నిరవధికంగా వాయిదా వేస్తున్నామని చెప్పడంతో ఇక ఈ సీజన్ క్లోజ్ అయినట్లేనని విశ్లేషకులు అంటున్నారు. ఈ విషయంలో బీసీసీఐ మరింత స్పష్టత ఇస్తుందేమో చూడాలి. యుద్ధ పరిస్థితులు చల్లబడ్డాక టోర్నీ నిర్వహణ విషయంలో తమ నిర్ణయాన్ని బోర్డు పెద్దలు మార్చుకుంటారా అనేది చెప్పలేం.

# పాక్, భారత్ మధ్య సింధూ జలాల ఒప్పందం

## మాది సహాయక పాత్ర మాత్రమే

## ప్రపంచబ్యాంక్ అధ్యక్షుడు బంగా

న్యూఢిల్లీ,మే9:భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు భగ్గుమంటున్నాయి. దాయాదిని అన్ని వైపుల నుంచి దిగ్బంధిస్తోన్న కేంద్ర ప్రభుత్వం.. సింధుజలాల ఒప్పందం అమలును నిలిపివేసింది.. దీనిపై తాజాగా ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు అజయ్ బంగా స్పందించారు. ఈ ఒప్పందం విషయంలో ప్రపంచబ్యాంక్ జోక్యం చేసుకొని సమస్యను ఎలా పరిష్కరిస్తుందనే దానిపై ఊహాగానాలు అర్థం లేనివని అన్నారు. ఈ బ్యాంక్ పాత్ర ఒక సహాయకుడిగా మాత్రమే ఉంటుందని బంగా స్పష్టం చేశారు. ప్రస్తుతం బంగా భారత్‌లో పర్యటిస్తున్నారు. ఆయన ప్రధాని మోదీతో భేటీ- అయ్యారు. ఈ రోజు ఉత్తర్‌ప్రదేశ్‌తో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను కలిశారు. అలాగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతల సమయంలో ఆయన మనదేశంలో పర్యటించడం ప్రాధాన్యం సంతరించుకుంది. సింధు, దాని ఉపనదుల జలాలను పంచుకోవడానికి ప్రపంచబ్యాంకు మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఒప్పందం కుదిరింది. దీనిపై 1960 సెప్టెంబరులో నాటి భారత ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, పాకిస్థాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ సంతకాలు చేశారు. ఒప్పందం ప్రకారం సింధు ఉప నదుల్లో తూర్పున పారే రావి, బియాస్, సట్లెజ్ నదులపై భారతదేశానికి హక్కులు లభించాయి. వీటి సగటు- వార్షిక ప్రవాహం 33 మిలియన్ ఎకరాల అడుగులుగా ఉంది. సింధు నదితోపాటు- దాని పశ్చిమ ఉపనదులైన జీలం, చీనాబ్‌లపై పాకిస్థాన్‌కు హక్కులు దక్కాయి. సింధు నదీ జలాల పంపిణీ ఒప్పంద నియమ నిబంధనలపై పునఃసమీక్ష జరపాల్సి ఉందని భారత్ కొంతకాలంగా డిమాండ్ చేస్తోంది. 1960లో ఒప్పందం కుదిరిన నాటికి, ఇప్పటికీ రెండు దేశాల జనాభాలో, తాగు, సాగు నీటి అవసరాలలో చాలా మార్పులు వచ్చాయనీ, పర్యావరణ, భౌగోళిక, రాజకీయపరంగా కూడా మార్పులు చోటు-చేసుకున్నాయని గుర్తుచేసింది. వాటిని పరిగణనలోకి తీసుకొని ఒప్పందాన్ని సమీక్షించాల్సి ఉందని భారత్ స్పష్టంచేసింది. అయితే, దీనిపై పాక్ మాత్రం వ్యతిరేకత వ్యక్తంచేస్తూ వస్తోంది. ఈ పరిణామాల వేళ తాజాగా పహల్గాం దాడితో ఈ ఒప్పందం అమలును భారత్ నిలిపివేస్తూ కఠిన నిర్ణయం తీసుకుంది.

# భారత్,పాక్ యుద్ధవేళ

## చొరబాట్లకు యత్నించిన ముష్కరులు ఏడుగురిని కాల్చివేసిన భద్రతాబలగాలు

న్యూఢిల్లీ,మే9:భారత సైన్యం కొడుతున్న దెబ్బలకు పాకిస్తాన్‌కు చుక్కలు కనిపిస్తున్నాయి. పాకిస్తాన్ పెంపుడు కుక్కలైన టెర్రరిస్టులను సైన్యం ఏరిపారేస్తోంది. తాజాగా భారత్‌లోకి చొరబడ్డానికి ప్రయత్నించిన 7 గురు టెర్రరిస్టులను బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ అంతం చేసింది. శుక్రవారం పాక్ రేంజర్ల సాయంతో 7 గురు టెర్రరిస్టులు జమ్మూకాశ్మీర్‌లోని సాంబ సెక్టార్‌లోకి చొరబడ్డానికి ప్రయత్నించారు. అప్రమత్తం అయిన బార్డర్ సెక్యూరిటీ- ఫోర్స్ వారిని కాల్చిపడేసింది. ఆపరేషన్ సిందూర్ కారణంగా 100 మంది దాకా -టెర్రరిస్టులు బలయ్యారు. దీంతో పాకిస్తాన్ తట్టు-కోలేకపోయింది. భారత్‌ను దెబ్బ తీయడానికి ప్రయత్నాలు మొదలుపెట్టింది. న 15 చోట్ల సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేసింది. చైనా మిస్సైల్స్, డ్రోన్లతో రెచ్చిపోయింది. భారత సైన్యం వాటిని ధ్వంసం చేసి పడేసింది. ఈ నేపథ్యంలోనే మరోసారి లైన్ ఆఫ్ కంట్రోల్ పొడువునా పాకిస్తాన్ రేంజర్లు దాడులకు పాల్పడ్డారు. మిలటరీ స్టేషన్లను ఇతర నగరాలను టార్గెట్ చేస్తూ మిస్సైల్స్, డ్రోన్లను ప్రయోగించారు. భారత సైన్యం వారి ప్రయత్నాలను సమర్థవంతంగా తిప్పికొట్టింది.



## పారిశుద్ధ్య యంత్రసామాగ్రి వినియోగం



శ్రీశైలంవిజయ సారథి):స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు గురువారం పారిశుద్ధ్య విభాగంలో వినియోగించేందుకు ఒక ఆటోను మరియు పారిశుద్ధ్య యంత్రసామాగ్రిని విరాళంగా అందజేశారు.వీటి విలువ రూ. 6,06,500/- లని స్థానిక బ్యాంకు అధికారులు తెలియజేశారు.క్షేత్రపరిధిలో ఫాగింగు చేసేందుకుగాను రూ.3.10 లక్షలు విలువ గల ఆపి ఎక్స్ట్రా క్లాసిక్ ఆటోను, క్యూకంపార్టుమెంట్ నందు భక్తులు వేచి వుండే గదులను శుభ్రపరిచేందుకు రూ.1 లక్ష విలువగల సబ్బింగ్ అండ్ డ్రైయింగ్ మిషన్ను, చెత్తాచెదారాలను, వ్యర్థ పదార్థాలను తొలగించేందుకు రూ. 1.65 విలువగల లిట్టర్ పిక్కర్ మిషన్ను, మరియు పార్కింగ్ ప్రదేశాలు మొదలైనచోట్ల వ్యర్థ పదార్థాలను తొలగించేందుకు రూ.31,500 విలువగల వ్యాక్యూమ్ క్లీనర్లను వీరు అందజేయడం జరిగింది.కాగా ఈ రోజు నుంచి ఈ సామాగ్రి వినియోగాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణములో పిక్కర్ మిషన్ మరియు వ్యాక్యూమ్ మిషన్ పనితీరును కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ పరిశీలనలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు పి. మురళీ బాలకృష్ణ, పారిశుద్ధ్య విభాగపు సహాయ కార్యనిర్వహణాధికారి బి. మల్లికార్జునరెడ్డి, పారిశుద్ధ్యపు విభాగపు పర్యవేక్షకులు డి. రాధాకృష్ణ, సంబంధిత గుమాస్తా ఎమ్. కార్తీక్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఊయల సేవ

శ్రీశైలం(విజయ సారథి):లోకకల్యాణం కోసం దేవస్థానం శుక్రవారం సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయల సేవను నిర్వహించనున్నది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయల సేవ జరిపించ బడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది.అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయల సేవ నిర్వహించబడుతుంది.ఊయల సేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడుతాయి..పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.

## నందీశ్వరస్వామివారికి విశేషపూజలు

శ్రీశైలం(విజయ సారథి): శుక్రవారం మధ్యాహ్నానికి త్రయోదశి ఘడియలు రావడంతో నందీశ్వరస్వామి వారికి పరోక్షసేవగా విశేషార్చన జరిపించబడుతుంది.ప్రతీ మంగళవారం రోజున మరియు త్రయోదశిరోజులలో దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది.అయితే ప్రతి నెలలో కూడా త్రయోదశి రోజులలో అనగా శుద్ధ త్రయోదశి మరియు బహుళ త్రయోదశి రోజులలో భక్తులు నందీశ్వరస్వామివారి పూజను పరోక్షసేవగా జరిపించుకునే అవకాశం కూడా కల్పించబడింది.కాగా ఈ రోజు మొత్తం 17 మంది భక్తులు పరోక్షసేవగా ఈ నందీశ్వరస్వామి విశేషపూజను జరిపించుకుంటున్నారు.ఈ పరోక్షసేవలో తెలుగురాష్ట్రాల నుంచేకాకుండా మహారాష్ట్ర, ఒడిస్సా నుంచి కూడా భక్తులు ఈ విశేషపూజను నిర్వహించుకుంటున్నారు.ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది.అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది.9 తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది.వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది.కాగా త్రయోదశి రోజున జరిపించబడే నందీశ్వరస్వామివారి పరోక్షసేవకు భక్తులు ఆన్లైన్ ద్వారా రూ.1,116/- లను సేవారుసుముగా చెల్లించాల్సి ఉంటుంది.భక్తులు సేవా రుసుమును శ్రీశైలం దేవస్థానం వెబ్సైట్ ద్వారా చెల్లింపు చేయవచ్చు.సందీశ్వరస్వామివారి ఆరాధన వలన సంతానంలేనివారికి సంతానం కలుగుతుందని, సమస్యలు తొలగి సుఖసంతోషాలు కలుగుతాయని, ఋణబాధలు తీరుతాయని, అనారోగ్యం తొలగి ఆరోగ్యం చేకూరుతుందని, కష్టాలు నివారించబడతాయని, మానసిక ప్రశాంతత చేకూరుతుందని పండితులు పేర్కొంటున్నారు.అదేవిధంగా ఈ స్వామికి నానబెట్టినశనగలను సమర్పించడం వలన కోరిన కోరికలు నెరవేరుతాయని చెప్పబడుతోంది. అందుకే ఈ స్వామివారికి శనగలబసవన్న అనే పేరు కూడా ప్రసిద్ధంగా ఉంది.ఈ పరోక్షసేవ ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించేందుకు వీలుగా ప్రసార వివరాలు, ప్రసారాల సమయం మొదలైనవాటిని ఎప్పటికప్పుడు సేవాకర్తలకు తెలియజేయడం జరుగుతున్నది.సేవాకర్తలేకాకుండా భక్తులందరు కూడా వీటిని శ్రీశైలటి.వి / యూ ట్యూబ్ ద్వారా వీక్షించవచ్చును.కావున భక్తులందరు కూడా ఈ పరోక్షసేవను సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నాము.ఇతర వివరములకు దేవస్థానం సమాచార కేంద్ర ఫోన్ నంబర్లు 83339 01351 / 52 / 53 లను సంప్రదించవచ్చును.

# 340 సి రోడ్డు వెడల్పునకు భూమి యజమానులు సహకరించాలి

### మే 16 లోపల యజమానులు వారి డాక్యుమెంట్లు సమర్పించాలి.:జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య




కర్నూలు(విజయ సారథి):కర్నూలు నగరం గుండా వెళ్లే 2.3 కిలోమీటర్ల పొడవైన నంబర్ 340- సి రోడ్డు వెడల్పు చేయు కార్యక్రమానికి సంబంధించిన భూ యజమానులు మున్సిపల్ కార్పొరేషన్ కు సహకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. నవ్య కోరారు.శుక్రవారం ఉదయం మున్సిపల్ కౌన్సిల్ హాల్ సమావేశం మందిరంలో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దామోదరం సంజీవయ్య సర్కిల్ నుండి నందికొట్కూరు రోడ్డు లో శ్రీ సాయి గార్డెన్స్ వరకు రోడ్డు వెడల్పులో ప్రభావితమయ్యే భవన, స్థలము యజమానులతో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నాలుగు నెలల క్రితం జరిగిన సమావేశం లో మీ అందరి కోరికపై 120 అడుగుల వెడల్పు ఉండాల్సిన రోడ్డును 100 అడుగుల రోడ్డుగా మార్చడానికి ప్రభుత్వాన్ని ఒప్పించడం జరిగిందని కావున భవన, స్థలం యజమానులు వెంటనే తమకు సంబంధించిన డాక్యుమెంట్లను మున్సిపల్ కార్పొరేషన్ కి అందించి మున్సిపల్ అధికారులకు కు సహకరించాలని కోరారు.ఈ సంవత్సరం ఫిబ్రవరిలో జరిగిన రివైజ్డ్ వాల్యుయేషన్ ( సబ్ రిజిస్టర్ కార్యాలయం వారి వాల్యుయేషన్ ) ప్రకారం ఖాళీ స్థలానికి టిడిఆర్ బాండ్ల రూపంలో మరియు భవనాలకు వాటి ప్లింత్ ఏరియా ను బట్టి ఆర్ అండ్ బి విభాగం వారు చేసే వ్యాల్యూషన్ బట్టి నగదు చెల్లించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ భూ యజమానులకు తెలియజేశారు. మే 16 లోపల యజమానులు వారికి సంబంధించిన డాక్యుమెంట్స్ ని సమర్పించినట్లయితే వాటిని వెంటనే స్క్రూటినీ చేసి అప్రూవల్ చేయడం జరుగుతుందని , తదుపరి సర్వే చేసి రోడ్డును నిర్మించడం కూడా జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. యజమానులు వీలైనంత త్వరగా డాక్యుమెంట్లను మున్సిపల్ కార్పొరేషన్ కు అందజేసి సహకరించవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా కొంతమంది యజమానులు అడిగిన సమస్యలకు జాయింట్ కలెక్టర్ సమాధానమిచ్చారు. కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ భూమి యజమానులకు అనుకూలంగా ప్రభుత్వాన్ని 100 అడుగుల వెడల్పు ఉండే విధంగా ఒప్పించడం జరిగిందని కావున వెంటనే సంబంధిత డాక్యుమెంట్లు కార్యాలయానికి ఆలస్యం లేకుండా అప్పగించి సహకరించవలసిందిగా కోరారు. ఇంతవరకు 90 మంది డాక్యుమెంట్లు సమర్పించారని, మిగిలిన వారు వెంటనే సంబంధిత డాక్యుమెంట్లు సమర్పించే చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. భూ యజమానుల అనుమానాలు , సమస్యలను సహృదయంతో పరిష్కరిస్తామని,ఎటువంటి అనుమానాలు లేకుండా డాక్యుమెంట్స్ ని సమర్పించినట్లయితే వేగంగా మిగిలిన పనులు చేస్తామని కమిషనర్ తెలియజేశారు. ఈ సమావేశానికి టౌన్ ప్లానింగ్ అధికారి ప్రదీప్ కుమార్ , భూ యజమానులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి

### మే 12వ తేది నుండి మే 20వ తేది వరకు సప్లిమెంటరీ పరీక్షలు
### మొదటి సంవత్సరం సప్లిమెంటరీ పరీక్షలు వ్రాయనున్న 10,779 మంది విద్యార్థులు.
### ద్వితీయ సంవత్సర సప్లిమెంటరీ పరీక్షలకు హాజరు కానున్న 3325 మంది విద్యార్థులు.
### 42 పరీక్షా కేంద్రాల్లో పరీక్షల నిర్వహణ:జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్

నంద్యాల(విజయ సారథి):ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని డిఆర్ఓ ఛాంబర్ లో ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. సమావేశంలో డిఐఓ సునీత, డిఈసి మెంబెర్స్ రామన్, కృష్ణయ్య, ప్రభాకర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 12వ తేది నుంచి 20వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉ.9.గం.ల నుండి మ.12.గం.ల వరకు మొదటి సంవత్సర పరీక్షలు, మ.2:30.గం.ల నుండి సా.5:30 గం.లకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి సంవత్సరంకు సంబంధించి జనరల్ విభాగంలో 10,192 మంది, వొకేషనల్ 587 మొత్తంగా 10,779 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరానికి సంబంధించి జనరల్ విభాగంలో 2,959 మంది, వొకేషనల్ 366 మొత్తంగా 3325 విద్యార్థులు పరీక్షలకు హాజరు కావడం జరుగుతుందన్నారు. సప్లిమెంటరీ పరీక్షలను 42 పరీక్షా కేంద్రాల్లో (ప్రభుత్వ జూనియర్ కళాశాల-19, ఏపి మోడల్ స్కూల్స్-2, ప్రైవేటు అన్ఎయిడెడ్ జూనియర్ కళాశాలు-19) నిర్వహించడం జరుగుతుందన్నారు.



అందుకు వైద్యశాఖ అధికారులు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఆశా, ఎఎన్ఎంలతో మెడికల్ కిట్స్ ఏర్పాటు చేయాలని వైద్య సిబ్బందిని డిఆర్ఓ ఆదేశించారు. పరీక్షా సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి పరీక్షా కేంద్రాలకు వచ్చే విద్యార్థులకు ఇబ్బంది లేకుండా బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులను డిఆర్ఓ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లోని జిరాక్స్ సెంటర్స్ మూసి ఉంచేలా చూడాలన్నారు. అదే విధంగా పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను డిఆర్ఓ ఆదేశించారు. సున్నిత/సమస్యాత్మక పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా పూర్తి అయిన తర్వాత పరీక్షా పత్రాలను ఎప్పటికపుడు పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## భారతదేశ సైనికుడు మురళి నాయక్ కు ఘన నివాళి







కర్నూలు(విజయ సారథి):కర్నూల్ సిటీ బిర్లా కాంపౌండ్ లంబాడి హక్కుల పోరాట సమితి కార్యాలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఆర్ కైలాస్ నాయక్ మాట్లాడుతూ గురువారం దేశ సరిహద్దులలో పాకిస్తాన్ ఇండియా యుద్ధ సమయంలో జమ్మూ కాశ్మీర్ లో పాకిస్తాన్ సైనికులు జరిపిన కాల్పుల్లో దేశ భద్రతలో తనప్రాణాలను తృణప్రాయంగా భావించిన తెలుగు రాష్ట్రానికి చెందిన ఆర్మీజవాన్ మురళీనాయక్ త్యాగం మరువలేనిది. శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితాండ పంచాయతీకి చెందిన జవాన్ మురళీనాయక్ యుద్ధభూమిలో మరణించారన్న వార్తగ్భ్రాంతికి గురి చేసింది. మురళి నాయక్ దేశం కోసం దేశ ప్రజల కోసంప్రాణాలర్పించిన గిరిజన లంబాడి ముద్దుబిడ్డ మురళీ నాయక్ కు ఘన నివాళులు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇస్తున్నాం అన్నారు. పాకిస్థాన్- భారత్ మధ్య జరిగిన యుద్ధం లో దేశం కోసం వీర మరణం పొందిన మన రాయలసీమ ఉమ్మడి అనంతపూర్ జిల్లా గోరంట్ల మండలం, పుట్టగుండ్లపల్లి తాండా కు చెందిన శ్రీరామ్ నాయక్ కుమారుడు మురళి నాయక్ మన దేశం కోసం వీర మరణం పొందారు ఆయన పవిత్ర ఆత్మ కుశాంతిని సద్గతిని పొందాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ తమ గిరిజన జాతి వీర సైనికుడు మురళీ నాయక్ కి పెద్ద ఎత్తున దేశ బంజారా గిరిజన లంబాడి ప్రజలు అందరు శ్రద్ధాంజలి ఘటిద్దామన్నారు. జై భారత్, జై జై భారత్ మాత వందేమాతరం మురళి నాయక్ అమర్ హై...కార్యక్రమంలో పాల్గొన్నవారు నాగరాజు నాయక్ శంకర్ నాయక్ రామాంజనేయ నాయక్.


## అంకాళమ్మ వారికి విశేష పూజలు

శ్రీశైలం(విజయ సారథి):లోకకల్యాణం కోసం శ్రీశైలక్షేత్ర గ్రామదేవత అయిన శ్రీ అంకాళమ్మవారికి శుక్రవారం ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతీ శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మవారికి దేవస్థానంసేవగా (సర్కారి సేవగా) ఈ విశేషపూజ జరిపించబడుతోంది.ఇందులో భాగంగా శ్రీఅంకాళమ్మవారికి అభిషేకం, విశేషఅర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి.కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది.ప్రకృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది.కాగా ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది.చతుర్భుజాలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన డమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట మకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది.కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది.ఆ తరువాత లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.

## పకడ్బందీగా భద్రతాచర్యలు

దేవస్థానం పరిధిలో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టంగా అమలు చేయాలని కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు భద్రతా విభాగాన్ని ఆదేశించారు.ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ అన్నిచోట్ల కూడా భద్రతా తనిఖీలు పకడ్బందీగా ఉండాలని ఆదేశించారు. భద్రతా చర్యలలో పోలీస్ శాఖవారి పూర్తి సహాయ సహకారాలు పొందాలని భద్రతా విభాగపు పర్యవేక్షకులకు సూచించారు.ముఖ్యంగా దేవస్థానం టోల్ గేట్ వద్ద క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టాలన్నారు. అదేవిధంగా క్యూకాంప్లెక్సు, క్యూలైన్ల ప్రవేశద్వారం, ప్రధానాలయం, క్షేత్రపరిధిలోని జనసమ్మర్ధ ప్రదేశాలు, సాక్షిగణపతి, హఠకేశ్వరం, పాలధార పంచదార, శిఖరేశ్వరం మొదలైన చోట్ల కూడా భద్రత కట్టుదిట్టంగా ఉండాలన్నారు. భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.కంట్రోల్ రూము సిబ్బందికూడా జాగరూకతతో అన్ని ప్రాంతాలను పరిశీలిస్తూ, ఆయా ప్రదేశాలలో విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బందికి తగు సూచనలు ఇస్తుండాలన్నారు. క్షేత్రపరిధిలోని ఆయా ప్రదేశాలన్నీ ప్రస్ఫుటంగా కనపడేవిధంగా సీసీ కెమెరాల నిఘాను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని కూడా కార్యనిర్వహణాధికారివారు ఆదేశించారు.కాగా భద్రతా చర్యలలో భాగంగా ఈ రోజు (09.05,2025) ఉదయం నుంచే దేవస్థానం టోల్ గేట్ వద్ద భద్రతా చర్యలు మరింత పకడ్బందీగా చేపట్టబడ్డాయి. శ్రీశైలక్షేత్రానికి వచ్చే ప్రతీ వాహనాన్ని కూడా భద్రతా సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతోంది.ఇటీవల దేవస్థాన భద్రతా సిబ్బందికి అయిదురోజులపాటు శిక్షణా కార్యక్రమాలు కూడా నిర్వహించబడ్డాయి.భద్రతా విషయమై సిబ్బందికి మరింత అవగాహన కలిగించేందుకు శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయవలసినదిగా జిల్లా పోలీస్ శాఖ వారిని దేవస్థానం కోరడం జరిగింది.తదనుగుణంగా జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా మరియు ఆత్మకూరు డీఎస్పీ శ్రీ ఆర్.రామాంజీనాయక్ ఆదేశాల మేరకు పోలీస్ శాఖవారు ఈ శిక్షణా కార్యక్రమంలో సిబ్బందికి అవగాహనను కల్పించారు.దేవస్థానంలో విధులు నిర్వహించే మొత్తం భద్రతా సిబ్బందిని రెండు బృందాలుగా విభజించి ఈ శిక్షణను ఇవ్వడం జరిగింది.శిక్షణా కార్యక్రమములో క్యూలైన్ల నిర్వహణ, ఉత్సవాల సమయాలలో రోప్ పార్టీ విధులు, పెట్రోలింగ్ చేసే విధానం, వైద్యపరంగా అత్యవసర పరిస్థితులలో ( మెడికల్ ఎమర్జెన్సీ సమయాలలో చేయాల్సిన ప్రథమచికిత్స సీసీ కెమెరాల సర్వేలెన్స్, అగ్నిమాపక పరికరాల వినియోగం, ఇన్సిడెంట్ రిపోర్టింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది.





PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com